


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.


సంపుటి:1 సంచిక:224 మంగళవారం, 7-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ప్రభుత్వ శాఖల పనితీరుపై

# నెలవారీ ఆడిట్ జరగాలి

- మేథోమథనంతో మరింత మెరుగైన సేవలు
- పౌర సేవల్లో సంతృప్తి స్థాయే ముఖ్యం
- వాట్సప్ గవర్నెన్స్ వినియోగం మరింత పెరగాలి
- ఆర్టీజీఎస్, పౌర సేవలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డ్రోన్ సిటీకి ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన
- డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని నిర్ణయం



**అమరావతి, అక్టోబరు 6: లక్ష్యం న్యూస్**

వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవలు మరింత మెరుగు పరిచేందుకు అధికారులు మేధోమథనం జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పౌర సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఆర్టీజీఎస్, పౌర సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సమాచార శాఖ మంత్రి కె.పార్ధసారధి, సీఎస్ కే.విజయానంద్, ఐటీ, ఆర్టీజీఎస్, సీఎంఓ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవల్లో ప్రజల సంతృప్త స్థాయి పెంచడంపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రజల నుంచి ఐవీఆర్ఎస్‌తో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా వెల్లడిస్తున్న అభిప్రాయాల్లో సానుకూలత ఏ స్థాయిలో ఉంది, అసంతృప్తి ఎక్కడెక్కడ ఉందన్న సమాచారాన్ని క్రోడీకరించాలని సూచించారు. తద్వారా సమస్య మూలాలను కనుగొని వాటిని వేగంగా పరిష్కరించటం ద్వారా ప్రజల్లో సంతృప్తి స్థాయిని మరింత మెరుగుపరుచుకోవచ్చని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ డేటా లేక్‌లో అపారమైన సమాచారం నిక్షిప్తమై ఉందని తద్వారా డేటా ఆధారిత నిర్ణయాలను వేగంగా తీసుకునేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రం యూనిట్‌గా ప్రభుత్వం 19 విభాగాల ద్వారా అందిస్తున్న సేవలపై ప్రతీ రోజూ దృష్టి సారించాలని అలాగే ప్రతీ 15 రోజులకూ ఒకసారి సమాచార సేకరణ చేయాలని సూచించారు. వీటిపై ప్రతీ నెలా ఆడిట్ నిర్వహించి ప్రతీ మూడు నెలలకూ ఓ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. దీనికోసం రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గం స్థాయిలో సమాచారం తీసుకుని విశ్లేషించాలని పేర్కొన్నారు. 15 నెలలుగా ప్రజల్లో సంతృప్తి స్థాయి క్రమంగా మెరుగు పడుతోందని ఇది మరింత పెరగాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవల్లో ప్రజలు ఎలా స్పందిస్తున్నారన్నదే ప్రధాన అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా రెవెన్యూ రికార్డులు తారుమారై వివాదాలు పెరిగాయని... వాటిని సరిచేస్తున్నట్టు సీఎం తెలిపారు.

### ప్రధాని మోదీ చేతుల మీదుగా డ్రోన్ సిటీ శంకుస్థాపన

ప్రజలకు అందిస్తున్న సేవల ప్రమాణాలను మెరుగుపరుచుకుని సంతృప్త స్థాయిని పెంచుకోవాలని సీఎం సూచించారు. ప్రభుత్వ శాఖలు, అధికారులు, ఉద్యోగుల పనితీరు విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంలో నైపుణ్యాలు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో కొందరు సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందడం లేదని, అలాంటివారి అర్హతలు పరిశీలించి వారు కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు పొందేలా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్న 730 సేవల వినియోగం మరింతగా పెంచేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా సులభంగా అందుతాయనే భావన ప్రజల్లో విస్తృతమైతే ఎక్కువగా వినియోగించే ఆస్కారం ఉంటుందన్నారు. దీనికి తగినట్టుగా ప్రజల్లో అవగాహన మరింత పెంచాలని సూచించారు. డ్రోన్ల వినియోగానికి సంబంధించి ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రైవేటు వినియోగం కూడా పెరిగేందుకు ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైద్య రంగంతో పాటు వ్యవసాయ రంగంలోనూ డ్రోన్ల వినియోగం మరింతగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటనకు వస్తున్న దృష్ట్యా డ్రోన్ సిటీకి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. సీసీ కెమెరాలను ట్రాఫిక్ సహా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు.

## రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు..

**(బీహార్ నుంచి )**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 6, 11 తేదీల్లో 2 దశల్లో ఎన్నికలు జరుగుతాయని, నవంబర్ 14న ఫలితాలు ప్రకటిస్తామని భారత ఎన్నికల కమిషన్ సోమవారం తెలిపింది. కేంద్ర ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కలిసి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియాకు పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను వెల్లడించారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా సాగుతాయని బీహార్ ఓటర్లకు హామీ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ తర్వాత జరుగుతున్న మొదటి అసెంబ్లీ ఎన్నిక ఇది అని, 14 లక్షల మంది కొత్త ఓటర్లతో కలిపి మొత్తం 7.43 కోట్ల ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

## కేంద్రసాయం, రాష్ట్ర సహకారంతో

# గాడిన పడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్

- ఏడాదిలో 25 శాతం నుంచి 79 శాతానికి చేరిన కెపాసిటీ యుటిలైజేషన్
- స్టీల్ ప్లాంట్ బలోపేతానికి పూర్తి సహకారం... గరిష్ట సామర్థ్యం సాధించాలి
- విశాఖ స్టీల్ పై రివ్యూలో అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన



**అమరావతి, అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్**

విశాఖ ఉక్కు కర్మాగారం పటిష్టతకు, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఏడాది కాలంలో కేంద్ర సాయం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్లాంట్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి వచ్చిందని... ఇది ఆహ్వానించదగిన పరిణామంగా సిఎం అన్నారు. ప్లాంట్‌ని నష్టాల నుంచి బయటపడేయడానికి, బలోపేతం చేయడానికి యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సి ఉందన్నారు. గత ఏడాది కాలంలో తీసుకున్న చర్యలు, సమిష్టి నిర్ణయాలు, సమన్వయం కారణంగా ప్లాంట్ మంచి ఫలితాలు సాధిస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేయడంతో పాటు గరిష్ట ఉత్పత్తి స్థాయికి తీసుకువెళ్లే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో తీసుకున్న చర్యలను, వచ్చిన ఫలితాలను సమీక్షించారు.

### స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సమిష్టి కృషి

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం చంద్రబాబు చొరవ తీసుకుని ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి ఆర్థిక సాయం తెచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో నాడు కేంద్రం ప్లాంట్ పరిరక్షణ కోసం రూ.11,440 కోట్ల సాయం అందించింది. ఇందులో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో ఆ నిధుల్ని వినియోగించి ప్లాంట్‌ను గాడిన పెట్టే పనులు చేపట్టడం జరిగింది. ఏడాది కాలంలో అటు కేంద్ర సాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో అందిస్తున్న సహకారంతో ఉత్పత్తి సామర్థ్య గణనీయంగా పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్లాంట్ సామర్థ్యంలో 25 శాతం మాత్రమే ఉత్పత్తి జరగ్గా.... ఈ సెప్టెంబర్‌లో అది 79 శాతానికి చేరింది. ఇది మంచి పరిణామం అని దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని సిఎం చంద్రబాబు స్టీల్ ప్లాంట్ అధికారులకు సూచించారు. మూడవ త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతం ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని సిఎం సూచించారు. దీని కోసం అంతా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు, తిరిగి పూర్వవైభవం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని సిఎం తెలిపారు. ప్లాంట్ పనితీరు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేస్తామని సిఎం స్టీల్ ప్లాంట్ అధికారులకు తెలిపారు. అలాగే ప్రతినెలా సిఎస్ స్థాయిలో ప్లాంట్ పై రివ్యూ చేయాలని ప్లాంట్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సిఎండి అజిత్ కుమార్ సక్సేనా, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జివిఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులను నడిరోడ్డుమీద నిలబెడతారా ?




**తాడేపల్లి:లక్ష్యం న్యూస్**

ఉద్యోగులను చంద్రబాబు మోసం చేయటంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన హయాంలో అమలు చేసిన కార్యక్రమాలు, చంద్రబాబు మేనిఫెస్టోని చూపుతూ ట్వీట్ చేశారు. చంద్రబాబూ.. ఎన్నికలకు ముందు మీరు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు ఏమిటి? ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? తీపి తీపి మాటలతో అరచేతిలో వారికి వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా?. నడిరోడ్డుమీద నిలబెడతారా ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?" అంటూ నిలదీశారు."మంత్రివర్గ సమావేశం జరిగిన ప్రతిసారి, ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీల అమలు గురించి, వారికి చెల్లించాల్సిన బకాయిల గురించి మీ నుంచి ప్రకటన వస్తుందని వాళ్లు ఆశగా ఎదురుచూడడం, చివరకు ఉసూరు మనిపించడం మీకు అలవాటుగా మారింది. కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధ అంతా భూ పందేరం మీద తప్ప, ప్రజల మీద, ఉద్యోగస్తుల మీద కాదు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రజలమీద, ఉద్యోగస్తుల మీద మీకున్నది కపట ప్రేమే. వారిని నమ్మించి వెన్నుపోటు పొడవటం, మీకు అలవాటే. మీరుపెట్టే బాధలు భరించలేక ఇప్పుడు వారంతా రోడ్డుమీదకు వస్తున్నారు. చంద్రబాబూ.. మీరు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. ఉద్యోగులకు మీరిచ్చిన హామీలు ఏమిటో ఒక్కసారి మీ మేనిఫెస్టో చూడండి. అందులో ఒక్కటైనా నెరవేర్చారా?" అంటూ వైయస్ జగన్ ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చిన వెంటనే IR అన్నారు. మరి ఇచ్చారా? మెరుగైన PRC అంటూ ఊదరగొట్టారు. మరి PRC సంగతి ఏమైంది?. మేం అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లోనే ఉద్యోగులకు IR ప్రకటించాం. అంతేకాకుండా మా హయాంలోనే మేం PRC వేసి, దానికి ఛైర్మన్‌నుకూడా నియమిస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత, IR ఇవ్వకపోవడం ఒక మోసమైతే, ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందని ఉద్దేశ పూర్వకంగా PRC ఛైర్మన్‌ని వెళ్లగొట్టారు.

# జనసేన నేతలకు

## అధినేత పవన్ కల్యాణ్ కీలక సూచనలు

- యువత, మహిళల ఆకాంక్షలను అర్థం చేసుకోవాలన్న పవన్ కల్యాణ్
- స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచన
- స్థానిక ఎన్నికల్లో కొత్త నాయకత్వానికి యువతరానికి ప్రోత్సహించాలన్న పవన్ కల్యాణ్




**ఏలూరు అక్టోబర్ 6(లక్ష్యం) ప్రతినిధి:**

ప్రజాప్రతినిధులుగా మనమందరం యువత, మహిళల ఆకాంక్షలను అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల నిర్మాణం, అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటికి అవసరమైన ప్రాజెక్టుల సాధన, నిధుల సమీకరణపై ప్రతి శాసన సభ్యుడు అధ్యయనం చేసి ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు.మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిన్న జనసేన పార్టీ శాసన సభా పక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పాలన, రాజకీయపరమైన అంశాలపై పవన్ దిశానిర్దేశం చేశారు.

### ప్రజా ప్రతినిధులు 5 నియోజకవర్గాల చొప్పున..


ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ 5 నియోజకవర్గాల చొప్పున బాధ్యత తీసుకొని పార్టీ శ్రేణులతో మమేకం కావాలని సూచించారు. జన సైనికులు, వీర మహిళలకు భరోసా కల్పించే దిశగా అడుగులు వేయాలని తెలిపారు. ఈ క్రమంలో వారితోపాటు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని, తద్వారా ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారులకు సంక్షేమం ఏ విధంగా చేరుతుంది, అక్కడి యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఏ విధంగా కల్పించాలి .మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం లాంటి విషయాలపై దృష్టి సారించాలని తెలిపారు. అదే సందర్భంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కల్పిస్తున్న రహదారుల కల్పన, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించాలని, కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందుకోసం శాసన సభాపక్షం నుంచే ఒక్కో అంశంపై ఒక్కో కమిటీ వేసుకొందామన్నారు. ఆరు వారాల్లోగా ఆయా కమిటీలు నివేదికలు అందించాలని తెలిపారు.

### నవతరం రాజకీయ, సామాజిక ఆలోచనలు తెలుసుకోవాలి

జనసేన పార్టీకి మిలీనియల్స్ బలంగా నిలిచారు. అదే క్రమంలో వారి ఆకాంక్షలు గ్రహించాలన్నారు. వారితోపాటు 'జెన్ జీ' తరంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, చర్చిస్తూ ఉండాలని సూచించారు. ఈ తరం వారి రాజకీయ, సామాజిక ఆలోచనలు అర్థం అవుతాయని, వారు తీసుకొస్తున్న ఆవిష్కరణలు తెలుస్తాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్‌ను ఎలా నిర్మించి, ఎన్ని వందల కోట్లు ప్రజా ధనాన్ని ఖర్చుపెట్టిందీ కూడా నవ తరానికి స్పష్టంగా తెలుసునని అన్నారు. మనం కచ్చితంగా రుషికొండ ప్యాలెస్‌ను సద్వినియోగపరచడంపై బలంగా దృష్టిపెట్టాలన్నారు.

## నిత్యం విష ప్రచారం మీదే బతుకుతున్న భూమన

# ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్



**మంగళగిరి,లక్ష్యం న్యూస్**

మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చిరాంప్రసాద్ విమర్శలు గుప్పించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పార్టీ అబద్ధాల పునాదిగా, అసత్యాలే ఎజెండాగా నడిచే పార్టీ అని వారికి నిజాలు చెప్పే అలవాటు లేదని తీవ్రంగా విమర్శించారు. వీరు తిరుమలలో వెంకన్న స్వామి లేడనో, లక్ష్మణుడు సీతమ్మకు గీత గీయలేదనో అహల్య రాయిగా మారలేదనో కూడా చెప్పగలరని ఇదే వైసీపీ సిద్ధాంతమని ఆరోపించారు. భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారానికి వెనకాడని వ్యక్తి అని ఆయన గతాన్ని గుర్తు చేశారు. భూమన తన జీవితాన్ని స్వంత డబ్బులు లేకుండా, ఒక పార్ట్‌నర్‌తో కలిసి జిరాక్స్ మిషన్ నడిపే వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. భూమన భూకబ్జాలు, అవినీతి అక్రమాలు చేశారని విమర్శించారు. స్వర్ణముఖి నదిలో 11 ఎకరాలు కబ్జా చేశారని, దానిపై విచారణ జరుగుతోందని తెలిపారు. కపిల తీర్థం ఎదురుగా ఉన్న జ్ఞాన మందిరం భవనాన్ని కూడా కబ్జా చేసి, తన పీఏ పేరు మీద అద్దెకు తీసుకుని హెూటల్ నడుపుతున్నారని దీనిపైనా విచారణ నడుస్తోందని పేర్కొన్నారు. అన్నమయ్య సెంటర్‌లో కూడా కబ్జా చేశారని ఆరోపించారు. తిరుపతిలో ఉన్న గోవిందరాజు స్వామి, కోదండ స్వామి సత్రాల్లోని 450 గదులను కూలగొట్టి డబ్బులు మళ్లించారని, అలాగే ?600 కోట్ల టెండర్లలో కూడా అవినీతి జరిగిందన్నారు. టీడీఆర్ బాండ్లలో కూడా భూమన అవినీతికి పాల్పడ్డారని, దానిపై కూడా విచారణ నడుస్తోందని పేర్కొన్నారు. భూమన అవినీతి భాగోతాలు "పాము పుట్ట"లాగా ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. బీ.ఆర్. నాయుడు టీవీ5, ఫార్మా కంపెనీల ద్వారా వేల మందికి ఉపాధి కల్పిస్తే, భూమన వేల మంది భూములను దోచేసిన ఘనత తన సొంతం చేసుకున్నారన్నారు. నాయుడు గారు నియామకమై సంవత్సరం అయినా ఒక్క చిన్న అవినీతి మరక కూడా లేదని ప్రశంసించారు. భూమనకి హిందూ ఆచారాలు, సంప్రదాయాల గురించి మాట్లాడే అర్హత లేదు. గతంలో కరుణాకర్ రాడికల్ స్టూడెంట్ లీడర్గా ఉన్నప్పుడు దేవుడి విగ్రహాలను ఉద్దేశిస్తూ "ఇది నల్లరాయి" రాయితో కొడితే తప్పేంటి? అని మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. పరివట్టం వివాదంపై కరుణాకర్ విమర్శలను ఖండిస్తూ టీటీడీ ఆచారాలను వివరించారు. ఈవో, జేఈఓ వంటి 'సర్కార్' ఉన్నతాధికారుల కుటుంబంలో ఎవరైనా చనిపోతే, మైలు అయిన తర్వాత పరివట్టం కట్టడం సంప్రదాయం అన్నారు. బీ.ఆర్. నాయుడు గారు కేవలం శాలువా మాత్రమే కప్పారని, అది ఆచారానికి విరుద్ధం కాదని తెలిపారు. భూమన అధికారంలో ఉన్నప్పుడు ధర్మారెడ్డి గారి కొడుకు చనిపోయినప్పుడు తానే దగ్గరుండి పరివట్టం కట్టించారు. ఇప్పుడు అదే ఆచారాన్ని విమర్శించడం "గురిగింజ సామెత"లా ఉందని ఎద్దేవా చేశారు. మఠాధిపతులు, పీఠాధిపతులు, చివరికి స్వామి వారి ఉత్సవాల్లోని ఏనుగు చనిపోయినా కూడా ఆచారం ప్రకారం పరివట్టం కడతారని ఆచారాన్ని వివరించారు. వెంకటేశ్వర ఎంప్లాయిస్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్‌గా విరసంలో పని చేసిన తన సోదరుడు సుబ్రహ్మణ్య రెడ్డిని నియమించారు. బర్డ్స్ డైరెక్టర్‌గా రెడ్డప్ప రెడ్డి గారిని, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ప్రత్యేక అధికారిగా జయచంద్ర రెడ్డిని అన్యాయంగా నియమించారని ప్రశ్నించారు. గుడిలో పూజారులు మాత్రమే పాల్గొనే ఏకాంత సేవలోకి బయటి వ్యక్తులను తీసుకెళ్లిన ఘనత కూడా భూమనదేనని ఆరోపించారు. భూమన హిందూ సాంప్రదాయాలపై, టీటీడీపై మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, లేదంటే ప్రజలు జ్ఞానం లేని వ్యక్తిగా భావిస్తారని హెచ్చరించారు.

# సంపాదకీయం

## పీఓకేలో తిరుగుబాటు భారత్ కి ఆయుధమా..

పాక్ ఆక్రమిత కశ్మర్ లో ఇప్పుడు ప్రజా తిరుగుబాటు జరుగుతోంది. ప్రజలంతా పాక్ ప్రభుత్వంపై తిరగబడుతున్నారు. అన్నీ స్తంభించిపోయాయి. ప్రజల్ని కట్టడి చేయడానికి పాకిస్తాన్ పెద్ద ఎత్తున సైన్యాన్ని పంపింది. వారు ఆందోళనలపై కాల్పులు జరిపి కొంత మంది చనిపోవడానికి కారణం అయ్యారు. ఇది అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇప్పుడు పీవోకేలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది.తిరుగుబాటుదారులు పాకిస్తాన్ ప్రభుత్వం వద్ద 30కిపైగా డిమాండ్లు పెట్టారు. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం చర్చలకు కమిటీని నియమించిది. ఆ డిమాండ్లను తీర్చేంత శక్తి పాక్ ప్రభుత్వం వద్ద లేదు. ఏదో విధంగా టైంపాస్ చేయాలని.. ఘర్షణలు చెలరేగకుండా.. తిరుగుబాటును ఆపేయాలని అనుకుంటోంది. అక్కడ జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనపై భారత్ స్పందించింది. వాటికి పాకిస్తాన్ ను బాధ్యత వహించేలా చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరుతోంది. ఇటీవల ఆఫ్ఘన్ శివార్లలో సొంత దేశ ప్రజలపై సైన్యంతో మిస్సైళ్ల దాడి చేయించింది పాకిస్తాన్. ముప్పై మందికిపైగా చనిపోయారు. వారంతా టెర్రరిస్టులని పాక్ చెప్పుకుంది.ఓ వైపు బలూచిస్తాన్, మరో ఆఫ్ఘన్ సరిహద్దు ప్రాంతాలు, మరో వైపు పీవోకే ఇలా.. అన్ని వైపుల నుంచి పాకిస్తాన్ సమస్యలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో భారత్ పాకిస్తాన్ కు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఆ దేశం మళ్లీ ఉగ్రవాద కార్యకలాపాలను పెంచుతోందని .. ఈ సారి కుట్రలు చేస్తే ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తోంది.పహల్గాం దాడితో ఉగ్రవాదులపై ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత, పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి చర్చ జరుగుతోంది. కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుంది. భారతదేశంలో పీవోకేలో చేరాలనే డిమాండ్లు పెరిగాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పీవోకే అనేది భారత్‌లోని భాగమే. త్వరలోనే పీఓకే భారతదేశంలో మళ్లీ చేరుతుందని చెప్పారు. పీవోకే యుద్ధం ద్వారా కాకుండా, చర్చల ద్వారా దేశానికి తిరిగి వస్తుందని అనుకోవాలా? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నందుకు దేశ ప్రజలకు ఇది బాధాకరమైన విషయంగా మిగిలిపోయింది. గిల్గిట్ బాల్టిస్తాన్ నుంచి హుంజా లోయ వరకు భారతదేశంలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాం అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌ను తిరిగి తీసుకురావడం అనేది ప్రభుత్వం ప్రకటన మాత్రమేనా లేదా నిజంగా పీఓకేను తిరిగి భారత్‌లో విలీనం సాధ్యమవుతుందా అనే విషయాలపై రాజ్‌నాథ్ సింగ్ ప్రకటన కొన్ని సమాధానాలను ఇచ్చింది. పీవోకే అంశాన్ని పదేపదే ప్రస్తావించడం అంటే పాకిస్తాన్‌పై చర్చలకు ఒత్తిడి పెంచడం. మరోవైపు భారత ప్రతినిధులు ప్రపంచంలోని పలుదేశాలకు వెళ్లి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని.. దాని ద్వారా ప్రపంచానికి కలుగుతున్న నష్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరిస్తూ పాక్ పై దౌత్యపరంగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. పీవోకేను తిరిగి తీసుకురావడానికి రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. మొదటి మార్గం చర్చలు జరపడం, రెండవ మార్గం సైన్యాన్ని రంగంలోకి దింపి యుద్ధం చేయడం. పీవోకేపై మాట్లాడటానికి పాక్ మీద ఒత్తిడి పెంచి చర్చలకు రప్పించాలని ప్లాన్ చేస్తోంది కేంద్రం. అది అంత సులభం కాదు.2019లో పార్లమెంట్‌లో అమిత్ షా పీవోకే గురించి ప్రకటన చేసినప్పుడు, దేశం మొత్తం భావోద్వేగానికి లోనైంది. పీవోకే భారత్ లోని ఓ ముక్క మాత్రమే కాదు, అది ముఖ్యమైన భాగం. గిల్గిట్ నుంచి బాల్టిస్తాన్ వరకు ఉన్న ప్రాంతం భూతల స్వర్గం లాంటిది.పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ భాగం మూడు భాగాలు అయింది. పాకిస్తాన్ ద్వారా చైనా ఆక్రమణలోకి వెళ్ళిన ఒక భాగం, దీనిని అక్సాయి చిన్ అని పిలుస్తారు. రెండవ భాగం గిల్గిట్ బాల్టిస్తాన్, మిగిలిన మూడవ భాగం పీవోకే. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లోని 5,180 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని చైనాకు ఇచ్చింది. రెండవ భాగం అంటే గిల్గిట్‌లో 14 జిల్లాలు ఉండగా, మిగిలిన భాగం పీవోకేలో 10 జిల్లాలు ఉన్నాయి.స్వాతంత్ర్యం సమయంలో జమ్మూ కాశ్మీర్ రాజు హరి సింగ్ వేరుగా ఉండాలని చెప్పకపోతే పాకిస్తాన్ కాశ్మీర్‌లోని ఈ భాగాన్ని ఆక్రమించేది కాదు. 1947లో విభజన తర్వాత కొన్ని రోజులకు పీవోకే ఏర్పాటు ప్రారంభమయింది. 1947 ఆగస్టు 12న హరి సింగ్ భారత్‌లోనూ, పాకిస్తాన్‌తోనూ ఉండనని నిర్ణయించుకున్నాడు. జమ్మూ కాశ్మీర్‌ను స్వతంత్ర ప్రాంతంగా ఉంచాడు. కానీ కొన్ని రోజుల తర్వాత పాకిస్తాన్ సైన్యం కాశ్మీర్‌లోకి చొచ్చుకువచ్చింది. 1947 అక్టోబర్ 22న - పాకిస్తాన్ గిరిజనులు ట్రక్కులలో కాశ్మీర్‌లోకి చొరబడ్డారు. అక్టోబర్ 23న జమ్మూ కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించారు. దాని తరువాత. పాకిస్తాన్ పాలనపై అసంతృప్తి, పీవోకేను ఉగ్రవాద కేంద్రంగా ఉపయోంచడం ఓ కారణం. ఆపరేషన్ సింధూర్లో లష్క, జైష్ ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఎక్కువ భాగం పీవోకేలో ఉన్నాయి.పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లో వారిపై వ్యతిరేకత వినిపిస్తున్న చిత్రాలు సర్వసాధారణం. పీవోకేలో ముజఫ్ఫరాబాద్, నీలం లోయ, మీర్‌పూర్, కోట్లీ వంటి ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలు చాలా అందంగా ఉంటాయి, కానీ పాకిస్తాన్ తమ స్వలాభం కోసం వాటి రూపురేఖలు మార్చింది. మీర్‌పూర్ నుండి భింబర్ లోయ వరకు నివసించే ప్రజలు పాకిస్తాన్ నుంచి విముక్తి పొంది శ్రీనగర్, సోనమార్గ్, గుల్మార్గ్ ప్రజల వంటి జీవితాన్ని కోరుకుంటున్నారు. ఇదంతా వ్యూహాత్మకమేనని అంచనా వేస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇటీవల .. పాకిస్తాన్ తీరుపై హెచ్చరికలు జారీ చేయడానికి కూడా ప్రత్యేకమైన వ్యూహం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకోవడం బీజేపీ ప్రభుత్వానికి దీర్ఘకాల లక్ష్యం. ఏ చిన్న అవకాశం వచ్చినా వదిలి పెట్టేందుకు సిద్ధంగా లేదు. భారతదేశం వద్ద ఉన్న దానికంటే చైనా, పాకిస్తాన్ ఆక్రమణలో అధిక భూభాగం ఉంది. పాకిస్తాన్ పీవోకేలోని పెద్ద భాగాన్ని చైనాకు అప్పగించింది. దాంతో చైనా పాకిస్తాన్‌లో తమ ప్రభావాన్ని పెంచుకుంటూ భారత్ పై ఆధిపత్యం కోసం చూస్తోంది. రోడ్డు ద్వారా కొత్త మార్గాన్ని నిర్మిస్తోంది. చైనా గిల్గిట్ ద్వారా పాకిస్తాన్‌లోకి వెళ్తుంది. పీవోకే భారతదేశంలో చేరితే, అన్ని రకాల విభజన సమస్యల నుంచి ఉగ్రవాదం వరకు పరిష్కారం అవుతాయి. పీవోకే భారతదేశంలో చేరితే, పాకిస్తాన్, చైనా మధ్య సంబంధం బలహీనపడుతుంది. పీవోకే ద్వారా ఆ దేశాలు సహచరులుగా ఉన్నాయి. పీవోకే లభిస్తే, భారత సరిహద్దులు నేరుగా ఆఫ్ఘనిస్తాన్‌తో కలుస్తాయి.అయితే పీవోకేను స్వాధీనం చేసుకునే క్రమంలో దేశమంతా అలజడి రేగాలని కోరుకోవడం లేదు. సింపుల్ గా పనులు పూర్తి చేయాలని అనుకుంటోంది. ఆ దిశగానే జరుగుతున్న ప్రణాళికల్ని అమలు చేస్తున్నట్లుగా అనుకోవచ్చు

# ఉచిత కళ్లజోడులు పంపిణీ





**జగ్గయ్యపేట ,లక్ష్యం ప్రతినిధి :**
ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం రుద్రవరం గ్రామం లో మండవ బాబు రాజేంద్ర ప్రసాద్ ఇంటి ఆవరణ రుద్రవరంలో జయప్రద ఫౌండేషన్ సౌజన్యంతో, ఉచిత కళ్లజోడులు పంపిణీ ముఖ్య అతిథులు తొండపు దశరథ జనార్ధన్ చైర్మన్ - జయప్రద ఫౌండేషన్ కళ్ళజోడులు అవసరం అని డాక్టర్స్ గుర్తించిన వారు అందరకి ఉచితంగా కళ్ళజోడులు పంపిణీ చేశారుఈ కార్యక్రమం లో గాడిపర్తి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగానాగమలేశ్వరావు, మన్నెకళావతి, చావ అర్జునరావు, గోళ్లమూడి రమేష్ పాల్గొన్నారు

# జనసేన నేతలకు అధినేత పవన్ కల్యాణ్ కీలక సూచనలు

(మొదటిపేజీ తరువాయి )

నిర్దిష్ట కాల వ్యవధిలో రుషికొండ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకురావడం చాలా అవసరమన్నారు. ఆ దిశగా ప్రభుత్వానికి మన పార్టీ తరఫున ఆలోచనలు తెలియచేయా లని సూచించారు. జెన్ జి తరం అభివృద్ధికి, వారి ఉపాధి ఉద్యోగావకాశాలకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. నియోజకవర్గాలలో ఉన్న ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యేలు కూలంకషంగా పరిశీలన చేయాలని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని చర్చించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అదే విధంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు అనుసరించిన ఉత్తమ విధానాలు, విజయ గాథలను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియచేయాలని, వాటిని సభ ముందుకు తీసుకువెళ్దామన్నారు. నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జనవాణి కార్యక్రమాన్ని చేపట్టే దిశగా చర్యలు మొదలుపెట్టాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు, వారి బాధలు మరింతగా తెలుస్తాయన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలు

కూటమి పార్టీలపరంగా నియోజకవర్గాల్లో మూడు పార్టీల సమన్వయ సమావేశాలు ప్రతి నెలా నిర్వహించాలన్నారు. ఆ సమావేశాల్లో కూటమి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకొనేలా ముందుకు వెళ్ళాలని, ఈ క్రమంలో సమష్టిగా ఆలోచనలు చేసి, ఒక్కటిగా గళం వినిపించాలన్నారు. కూటమిని బలపరుస్తూనే మన పార్టీని బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని, ఇందుకోసం మన పార్టీ తరఫున త్రిశూల్ వ్యూహాన్ని అమలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలు త్వరలోనే తెలియచేస్తానన్నారు. వాటిని ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బాధ్యతల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలి. సార్వత్రిక ఎన్నికల్లో మనకు బలం ఉన్న నియోజకవర్గాల్లోనూ పొత్తు ధర్మం ప్రకారం పోటీకి దూరంగా ఉన్నామని, అక్కడి మన కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఒక్కొక్కరికి అప్పగిస్తున్న అయిదు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని, పార్టీ శ్రేణులతో మమేకం కావాలని, స్థానిక ఎన్నికల్లో యువతకు, కొత్త నాయకత్వానికి ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు.

# అక్షర శిల్పి కి అరుదైన గౌరవం!

- సమాచార రంగంలో సాటిలేని మేటి పాత్రికేయులు చందు సుబ్బారావు
- అక్షర శిల్పి కి అరుదైన గౌరవం
- అభినందించిన చందు సాంబశివ రావు
- అంతరిక్ష శాస్త్రవేత్త,జన సేన పార్టీ



పాత్రికేయులు చందు సుబ్బారావు

**గుంటూరు,లక్ష్యం ప్రతినిధి :**వార్తా జగత్తు అనేది సమాజానికి అద్దం. లోకంలో వెలుగులు, నీడలు, నిజాలు, మాయలు అన్నీ ప్రతిఫలించే ఆ అద్దాన్ని నిర్మించే శిల్పి ు జర్నలిస్టు. అలాంటి పవిత్ర వృత్తిలో మూడున్నర దశాబ్దాలకుపైగా తన ఆత్మను అర్పించి, కలం ద్వారా ప్రజాస్వరం పలికించిన ప్రియ సహోదరుడు శ్రీ చందు సుబ్బారావు గారు, భారత జర్నలిస్టుల సంఘం (Indian Journalists Union) కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక కావడం గర్వకారణం.తెనాలి సమీపంలోని కాకర్లమూడి లో రైతు కుటుంబంలో జన్మించి, కష్టపడి చదువుకుని, తెలుగు భాషను లయతో, లావణ్యంతో, లోతైన భావనతో ఆరాధించిన ఆయన ు తన భాషపట్ల, వృత్తిపట్ల ఉన్న అంకితభావంతో వార్తారంగంలో అడుగడుగునా ముద్ర వేసారు. పదబంధాలలో పౌరాణిక మాధుర్యం, వాక్యనిర్మాణంలో ఆధునిక స్పష్టత కలగలసి ఉండే ఆయన రచనలు ు పాఠకుని మనసును తాకే తీపి అనుభవం.నిజం కోసం, సమాజం కోసం, బాధ్యత కోసం ు అభ్యుదయ భావాలతో ఆయన జర్నలిజం సాగింది. అధికారాన్ని ప్రశ్నించే ధైర్యం, బాధితునికి బలమయ్యే నిష్పాక్షికత, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధత ు ఇవన్నీ కలిసి ఆయనను సత్యజీవిగా తీర్చిదిద్దాయి. అబద్ధాల మబ్బులు కమ్మిన వేళ, ఆయన కలం ప్రజాస్వరం లాగా గర్జించింది.ఇప్పుడు భారత జర్నలిస్టుల సంఘం కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక కావడం, కేవలం వ్యక్తిగత విజయమే కాదు ు జర్నలిస్టు సమాజం గౌరవానికి ప్రతీక. ఆ స్థానంలో ఆయన మరింత నిబద్ధతతో పనిచేసి, జర్నలిస్టుల హక్కులు, బాధ్యతలు, సాంఘిక రక్షణ కోసం కృషి చేస్తారని విశ్వసిస్తున్నాం.ఈ సందర్భంలో ఎన్నికైన ప్రతినిధులందరికీ హృదయపూర్వక శుభాభినందనలు. జర్నలిజం సత్యసాధనగా, సమాజసేవగా కొనసాగాలని, ప్రజాస్వామ్యానికి దీపస్తంభంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.జర్నలిజం జీవనోపాధి కాదు ు జీవనసాధన.ఇలాంటి విలువలను నిలబెట్టే సత్యయోధులకు మన వందనాలు.

– చందు సాంబశివ రావు
అంతరిక్ష శాస్త్రవేత్త,
జనసేన పార్టీ

# నకరికల్లు పట్టా భూమిలో అక్రమ రోడ్డు

## - బాధిత కుటుంబం ఆవేదన.



మాట్లాడుతున్న బాధితులు


**నకరికల్లు,అక్టోబర్ 6(లక్ష్యం న్యూస్):**
నకరికల్లు మండలంలో పట్టా భూమిపై జేసీబీతో అక్రమ రోడ్డు వేయడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ 205లో 12 సెంట్ల రిజిస్టర్ భూమి యజమాని, కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ అధికారుల సహకారంతో ఆక్రమణ జరిగిందని తెలిపారు.ఎమ్మార్వో, ఆర్ఐ, వీఆర్వో, సర్వేయర్, నేలటూరి వెంకటేశ్వరరావు కుటుంబం కలిసి కర్రలతో భయభ్రాంతులకు గురి చేసి నాలుగు సెంట్లు ఆక్రమించారని తెలిపారు. కోర్టులో పెండింగ్ ఉన్నప్పటికీ కూడా స్పందనాలో అర్జీలు ఇచ్చినప్పటికీ కూడా, తగు న్యాయం చేయకుండా అక్రమంగా మాపై దౌర్జన్యం చేశారని బాధితులు తెలిపారు.కులం పేరుతో నకరికల్లు ఎంఆర్ఓ, వీఆర్వో,సర్వేయర్ మమ్మల్ని దూషించి నెట్టివేశారని, పోలీసులు కూడా అధికారుల వైపు నిలిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, రెవెన్యూ అధికారులు మంత్రి లోకేష్ ఆఫీసులో ఉన్న వారితో మాకు సత్సంబంధాలు ఉన్నాయని మమ్మల్ని కోర్టులు, కలెక్టర్ ఆఫీసులు, పోలీసులు ఎవరూ ఏమీ చేయలేరని,మీ దిక్కున్న చోట చెప్పుకోండని మమ్మల్ని బెదిరించారని బాధితులు వాపోయారు.మా భూమిలో వేసిన అక్రమ రోడ్డును తొలగించి న్యాయం పొందేందుకు హైకోర్టు, ఎస్సీ కమిషన్‌ను కూడా ఆశ్రయిస్తామని బాధిత కుటుంబం హెచ్చరించింది.

# ప్రభుత్వ ఉద్యోగులను నడిరోడ్డుమీద నిలబెడతారా ?

(మొదటిపేజీ తరువాయి )

ఆ తర్వాత కొత్తగా ఎవ్వరినీ నియమించకుండా ఉద్యోగస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారు.న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు. ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్‌ను పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిగురించి ప్రస్తావించడంలేదు. ఇప్పటిదాకా ఇవ్వాల్సిన 4డీఏలు మొత్తం పెండింగ్. దసరా పండుగకు డీఏలు క్లియర్ అవుతాయని ఉద్యోగస్తులందరూ ఎంతో ఎదురు చూశారు. ఇప్పుడు దీపావళి పండుగ కూడా వస్తోంది. కాని, ఇచ్చే ఆలోచన మీకున్నట్టు అనిపించడం లేదు. %జూూ/ఊూ%లను పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పారు. కాని, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా దీనిమీద రివ్యూచేశారా?మా ప్రభుత్వ హయాంలో %జూూ%కు గొప్ప ప్రత్యామ్నాయంగా ఉద్యోగులకోసం %ఊూ% తీసుకు వచ్చాం. ఇప్పుడు అదే విధానంలోకి కేంద్ర ప్రభుత్వం సహా పలు రాష్ట్రాలు వెళ్తున్నాయి. మీరు.. %ూూ%ను తీసుకువస్తామన్నారు. మాకంటే గొప్పగా చేస్తామన్నారు. కాని ఏమీ చేయకపోగా, ఉద్యోగస్తులను త్రిశంకు స్వర్గంలోకి నెట్టారు. మిమ్మల్ని నమ్మిన పాపానికి వారు తీవ్రంగా నష్టపోతున్నా, మీలో ఏ మాత్రం చలనం లేదు.ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన %ూ=జ% బకాయిలు, పెండింగ్ డీఏలు, %ఊూీ, ూూ+ూ×%, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవ్స్ లేదా ఎన్‌క్యాష్ మెంట్ లీవులు%ూ% వీటి కింద దాదాపు రూ.31వేల కోట్ల బకాయిలు పెట్టారు. తమకు రావాల్సినవాటికోసం ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్నా ఒక్కపైసా కూడా ఇవ్వకపోవడంతో, వారంతా నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఏ తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తారో తెలియడం లేదు. ప్రతినెలా జీతాలకోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. కరోనా వల్ల తలెత్తిన ఆర్థిక సంక్షోభాల సమయంలోనూ మేం ఉద్యోగులకు జీతాలు సకాలంలోనే ఇవ్వగలిగాం. ఆరోజు మాపై మీరు తప్పుడు ప్రచారాలు చేశారు. ఇవాళ అలాంటి దారుణమైన పరిస్థితులు లేకపోయినా జీతాలు ఇవ్వలేకపోతున్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీదాన్ని అమలు చేయడంలేదు.మీరు అధికారంలోకి రాగానే వాలంటీర్లకు ఇచ్చే జీతాలు రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచుతామంటూ హామీ ఇచ్చి, కుట్రపన్ని, వారి పొట్టకొట్టి, ఇప్పుడు రోడ్డుమీద పడేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకూ మేలు చేస్తాం అని, వారినీ ఇప్పుడు రోడ్డు ఎక్కేలా చేశారు. విలేజ్ క్లినిక్కులూ, పీహెచ్‌సీలు మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రులన్నింటినీ నిర్వీర్యం చేశారు. జీరో వేకెన్సీతో ప్రజలకు తోడుగా ఉండే వైద్య శాఖను రోడ్డున పడేశారు...మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీలో పనిచేస్తున్న దాదాపు 52 వేల మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేశాం. ఇతర శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌ను కూడా మొదలుపెట్టాం. అర్హులైన 10,117 మందిని గుర్తించాం. వీరిలో 3,400 మందికి అపాయింట్ మెంట్ ఆర్డర్లు కూడా మా హయాంలోనే ఇచ్చాం. మిగిలిన వారికి అన్ని ప్రక్రియలు ముగిసినా కూడా ఇప్పటి వరకు అపాయింట్ మెంట్లు ఇవ్వకుండా, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కష్టాన్ని దోచుకునే అరాచక విధానాలకు స్వస్తిపలుకుతూ, వారికోసం ఆప్కాస్‌ను తీసుకు వచ్చి దళారీ వ్యవస్థను అంతం చేశాం. దాదాపు లక్ష మందికి సకాలానికే ఎలాంటి కత్తిరింపులు లేకుండా వారి జీతాలను, క్రమం తప్పకుండా ప్రతినెలా ఒకటోతారీఖునే ఇచ్చేవాళ్లం. ఇప్పుడు ఆప్కాస్‌ను రద్దుచేసి మళ్లీ దళారీ వ్యవస్థను తీసుకువస్తున్నారు. ఇంతకంటే అన్యాయం ఏముంటుంది? మేం అధికారంలోకి వచ్చిన వెంటనే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారందరికీ జీతాలు పెంచాం. మేం రాకమునుపు వరకూ, వీరి జీతాల చెల్లింపుల బిల్లు నెలకు రూ.1,100 కోట్లు అయితే, మేం వచ్చిన తర్వాత దాన్ని రూ.3వేల కోట్లకు పెంచాం. ఉద్యోగులకు %జునూ% కింద ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకపోవడంతో ఆస్పత్రులన్నీ వైద్యాన్ని నిరాకరిస్తున్నాయి. పేరుకు హెల్త్ కార్డులున్నా దానివల్ల ప్రయోజనం లేకుండా పోతోంది. %జునూ% కోసం ప్రభుత్వం తనవాటాగా ఇవ్వాల్సిన దాన్ని ఇవ్వకపోవడమే కాదు, తమ వాటాగా ఉద్యోగులు చెల్లించిన దాన్నికూడా విడుదలచేయడం లేదు. ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా?. చంద్రబాబుగారూ.. దాదాపు రెండేళ్ల కాలంలో ఉద్యోగులకైనా, ప్రజలకైనా మీరు వెన్నుపోటే పొడిచారు. వారికిచ్చిన హామీలన్నీ మోసాలుగా మారిపోయాయి. అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డెక్కుతూ మిమ్మల్ని ఎండగడుతున్నారు" అంటూ వైయస్ జగన్ ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు.

# స్వచ్ఛాంధ్ర అవార్డు అందుకున్న : 'అసిస్ట్' సంస్థ




**చిలకలూరిపేట అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్ :**పల్నాడు జిల్లాలో స్వచ్ఛతకై 'అసిస్ట్' (ASSIST) సంస్థ చేస్తున్న కృషికి గుర్తింపుగా, జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డును సంస్థ అందుకుంది. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు చేతుల మీదుగా, 'అసిస్ట్' సంస్థ అసోసియేట్ డైరెక్టర్ ఎం. విష్ణుప్రియ ఈ ప్రతిష్టాత్మక అవార్డును నరసరావుపేటలో స్వీకరించారు.జిల్లాలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం మరియు స్వచ్ఛత కార్యక్రమాల అమలులో 'అసిస్ట్' సంస్థ విశేష కృషిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. స్వచ్ఛత కోసం సంస్థ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, ప్రజల్లో తీసుకువచ్చిన చైతన్యం ఈ అవార్డుకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ, స్వచ్ఛత లక్ష్యాలను చేరుకోవడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని, 'అసిస్ట్' సంస్థ ఈ దిశగా ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న 'అసిస్ట్' సంస్థ కృషి అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేట్ డైరెక్టర్ ఎం. విష్ణుప్రియ మాట్లాడుతూ, ఈ అవార్డు సంస్థ సిబ్బంది కృషికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా పల్నాడు జిల్లా స్వచ్ఛత కోసం తమ సేవలను కొనసాగిస్తామని తెలిపారు.

# ప్రజాసేవలో రోజుకు 16 గంటలు అంకితం

**- నిరంతర సేవకులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**
**- తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్**



**నరసరావుపేట అక్టోబర్ 6 (లక్ష్యం న్యూస్)::**
ఎన్నికలు ముగిసిన తర్వాత ఎయిర్ కండిషనర్ గదుల్లో కూర్చొని కుంభకోణాలు చేస్తూ, కోట్లు సంపాదించే నాయకుల మధ్య, ప్రజలతో మమేకమై 16 గంటల పాటు సేవలో మునిగి పోతూ ప్రజాసమస్యల పరిష్కారానికి అడుగుమానడుగునా పోరాడే నిజమైన సేవకుడు ఎవరన్నా ఉన్నారు అంటే అది నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాత్రమే తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన, ఎన్నికల రోజు నుంచే ప్రజాసేవకు అంకితమై, సమాజంలో అరుదైన ఉదాహరణగా నిలుస్తున్నారు. సోమవారం నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించిన ఎమ్మెల్యే అరవింద బాబు, నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సాధారణంగా సోమవారాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయాల వద్ద ప్రజా దరా?స్తుల వేదికలు జరగటం సర్వసాధారణం. కానీ, దానికి భిన్నంగా తన పార్టీ కార్యాలయంలోనే ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుల సమస్యలు, మహిళల హక్కులు, యువత ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అనేక అంశాలపై అర్జీలు వచ్చాయి."ప్రజల సమస్యలు మా పార్టీ కార్యాలయంలోనే పరిష్కరించాలని నిర్ణయించుకున్నాము. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ప్రజలతో మమేకమై, వారి బాధలు తీర్చడమే మా లక్ష్యం. ఈ రోజు స్వీకరించిన అర్జీలకు ఒక వారంలోపు పరిష్కారం కల్పిస్తామని హామీ," అని ఎమ్మెల్యే అరవింద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయన సేవాభావాన్ని మెచ్చుకుని అభినందాలు తెలిపారు. ఒక రైతు, "ఎమ్మెల్యే గారు మాకు దేవుడిలా కనిపిస్తున్నారు. మా సమస్యలు విని, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నారు," అని అన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఈ రకమైన ప్రజా సమీక్షలను రోజువారీ ప్రక్రియగా మార్చారు. గెలిచిన రోజు నుంచే ఆయన 16 గంటల పాటు ప్రజాసేవలో నిమగ్నమవుతున్నారు. ఇటీవలే అక్టోబర్ 4న నరసరావుపేటలో ఆటో డ్రైవర్ల సంక్షేమ పథకాన్ని ప్రారంభించి, వారి జీవితాల్లో మార్పు తీసుకువచ్చారు. ఈ పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఆరోగ్య బీమా, ఆర్థిక సహాయం, వాహన నిర్వహణ సహకారాలు అందిస్తున్నారు.సామాన్యుల కారు ఆటో డ్రైవర్లు మా సమాజంలో రక్షకులు వారి సేవలకు మా ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించాలి, అని ఆయన పథక ప్రారంభ సమయంలో చెప్పారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చేస్తున్న కృషి, ప్రజల మధ్య మంచి సందేశాన్ని పంచుతోంది. "అంత్యజాతి, బలహీనుల సంక్షేమం మా ప్రాధాన్యత," అని తెలియజేస్తున్నారు.

## నరసరావుపేటలో రూ. 16.13 లక్షలతో నూతన సీసీ రోడ్డు, సైడ్ కాల్వ ప్రారంభోత్సవం

**– ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**





**నరసరావుపేట, అక్టోబర్ 6 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట 1వ వార్డులోని స్వర్గీయ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వనమా సుబ్బారావు ఇంటి లైన్‌లో రూ. 16.13 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు మరియు సైడ్ కాల్వను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఉమ్మడి కూటమి నాయకుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇప్పటికే అనేక సీసీ రోడ్లు, కల్వర్టులు, సైడ్ కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయించారని స్థానికులు కొనియాడారు. అభివృద్ధి నిధుల కోసం సంబంధిత శాఖ మంత్రులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించేందుకు ఆయన చేసిన కృషి ఫలితంగా నరసరావుపేట నియోజకవర్గానికి ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ "అభివృద్ధి మరియు సంక్షేమం ధ్యేయంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధిలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం" అని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నారని, దీని ఫలితంగా నియోజకవర్గంలో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన సీసీ రోడ్డు, సైడ్ కాల్వ నిర్మాణాన్ని స్వాగతించారు.

## సూపర్ GST-సూపర్ సేవింగ్స్

**– ద్విచక్ర వాహనాలు, వ్యవసాయ పరికరాలుపై 10 GST తగ్గుదలపై అవగాహన కల్పించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**






**నరసరావుపేట అక్టోబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
జీఎస్టీ 2.0 మార్పులతో ద్విచక్ర వాహనాల ధరల్లో గణనీయ తగ్గుదల వచ్చిన నేపథ్యంలో, నరసరావుపేట రావిపాడు రోడ్డులోని పలు ప్రముఖ వాహన షోరూముల్లో 'సూపర్ GST–సూపర్ సేవింగ్స్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో GST తగ్గక ముందు మరియు తర్వాత నూతన ద్విచక్ర వాహనాల ధరలను పరిశీలించి, పౌరులకు GST పై అవగాహన కల్పించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రధాన అతిథిగా పాల్గొని స్థానికులకు వివరణాత్మక సమాచారం అందించారు.కార్యక్రమం హీరో, హోండా, బజాజ్, సుజుకీ వంటి బ్రాండ్‌ల షోరూముల్లో జరిగింది. డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ 2.0 మార్పులు మా సామాన్య ప్రజలకు పెద్ద ఊరట. ముఖ్యంగా 350cc కంటే తక్కువ సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై GST రేటు 28% నుంచి 18%కి తగ్గడం వల్ల ధరల్లో సగటున 10% తగ్గుదల వచ్చింది. ఇది మా కమ్యూటర్ బైక్‌లు, స్కూటర్‌లు కొనుగోలు చేసే మధ్యతరగతి ప్రజలకు రూ.5,000 నుంచి రూ.21,000 వరకు సేవింగ్స్ అందిస్తోంది. వ్యవసాయ పరికరాలు (స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు, హ్యాండ్ పంపులు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, కంపోస్టర్లు, బయో–పెస్టిసైడ్‌లు, మైక్రోన్యూట్రియెంట్‌లు) మరియు ట్రాక్టర్లపై పన్ను రేట్లు గణనీయంగా తగ్గాయి. ఇది రైతులకు ధరల్లో రూ.10,000 నుంచి రూ.1.5 లక్షల వరకు సేవింగ్స్ అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మా ప్రజలు ఈ మార్పులను నేరుగా అర్థం చేసుకుని, తమ ఆదాయాన్ని ఆదా చేసుకోవచ్చు అని అన్నారు. ఈ తగ్గుదల సామాన్యులకు మాత్రమే కాకుండా, ఇన్సూరెన్స్ ప్రీమియంలపై కూడా 18% GST వల్ల రూ.500–రూ.2,000 సేవింగ్స్ ఇస్తోంది. ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా చూస్తోంది. వాహనం కొనాలనుకునే అందరూ ఈ అవకాశాన్ని పొందాలని అన్నారు. .

### పార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం (పాత గుంటూరు)

## నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం





**గుంటూరు అక్టోబర్ 6 (లక్ష్యం న్యూస్ )::**
గుంటూరు నగరంలోని ఎంతో పురాతనమైన, మరియు వందల సంవత్సరాల చరిత్ర గల శ్రీ గంగా పార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం (పాత గుంటూరు) నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా ఆలయ చైర్మన్ గా గాలి సతీష్ బాబు గారు వైస్ చైర్మన్ గా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాధు రామకృష్ణ గారు 8 మంది కమిటీ మెంబర్లుగా నియామకం జరిగినది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు గారు పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి మీ కమిటీ ఆలయాన్ని గతం కంటే ఇంకా అభివృద్ధి చేసి చూపించాలని వచ్చిన భక్తులకి సరైన సౌకర్యాలు కల్పించాలని విశేష వేళ్లలో పండుగ సందర్భాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నప్పుడు వారికి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని వారి కోరారు. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు కే వి సుబ్బారావు గారు నేరెళ్ల మాధవరావు గారు ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ భజరంగ్ రామకృష్ణ, బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్ ఉపాధ్యక్షులు వ%శీ%గిపురపు విమలాదేవి కార్యదర్శి నారాయణరెడ్డి దానబోయిన శివయ్య మండల అధ్యక్షులు మల్లాల లక్ష్మణ్,రామకృష్ణ, పలకలూరి శ్రీనివాసు, గాయత్రి బెహరా, మండల నాయకులు జితేంద్ర, తల్లం మనోజ్, బాబురావు, కారం శెట్టి రమేష్,సెక్ష%శీ% కమిటీ రామారావు,అరవింద్ గారు బిజెపి యువమోర్చ యశ్వంత్ మరియు %చీణూ% ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినారు

## గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి



**కొల్లిపర అక్టోబర్ 06 (లక్ష్యంన్యూస్)**
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కొల్లిపర తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి గ్రీవెన్స్ లో డిప్యూటీ తాశీల్దార్ కు గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ఎంపీడీవో వి విజయలక్ష్మి ఈవోపీఆర్డి పంచాయతీ కార్యదర్శి అలకానంద తో కలసి కాలనీని సందర్శించారు. తక్షణమే రెండు లక్షల రూపాయలతో రహదారులకు గ్రావెల్ తోలించటం పోయిన చోట విద్యుత్తు లైట్లు రెండు రోజుల్లో వేయించటం గడ్డి మందు దోమల నివారణ మందులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో చందోలు పద్మ, పి. శ్రీలత, సయ్యద్ రెహానా, కే.దుర్గా, సొంటి శివ నాగ దుర్గ, ఎం. వెంకటేష్, మాచర్ల తులసిమ్మ, షేక్ సర్తాజ్, కె.వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

## నందిగామ లో సూపర్ GST . సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని వ్యాపారులకు కరపత్రాల పంపిణీ



**నందిగామ ,999**
యన్టీఆర్ జిల్ల నందిగామ లో ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం నాడు నందిగామ పట్టణంలోని కోర్టుల రోడ్డు మరియు సీఎం రోడ్డు ప్రాంతాల్లో జరిగిన సూపర్ %+టూ% సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాపారస్తులకు %+టూ% సంబంధిత ప్రయోజనాలు, సేవింగ్స్ వివరాలు తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా వ్యాపారులు %+టూ% వ్యవస్థలోని సూపర్ సేవింగ్స్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రోత్సాహం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు వ్యాపారులతో మాట్లాడుతూ, "ప్రభుత్వం వ్యాపారుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. సూపర్ %+టూ% సూపర్ సేవింగ్స్ ద్వారా మీరు మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చు. ఈ కరపత్రాలలో వివరాలు ఉన్నాయి, వాటిని ఉపయోగించుకోండి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,ఆర్డీవో బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, వార్డ్ కౌన్సిలర్లు,స్థానిక వ్యాపార సంఘాల ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. వ్యాపారులు ఎమ్మెల్యే చొరవకు స్వాగతం పలికారు మరియు %+టూ% సంబంధిత సందేహాలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం పట్టణంలోని వ్యాపార వర్గాలకు మరిన్ని అవగాహన కల్పించింది.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మంగళగిరి అక్టోబర్ 06 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి పట్టణ పరిధిలోని రత్నాల చెరువు వద్ద ఆదివారం రాత్రి సుమారుగా పదిన్నర గంటల సమయంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మరణించిన వ్యక్తి వయస్సు 25 నుంచి 28 సంవత్సరాల మధ్యగా ఉండవచ్చని తెలిపారు. అతడు ఎర్రరంగు టిషర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి గుర్తింపు ఇప్పటివరకు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఆయన్ని ఎవరైనా గుర్తుపట్టిన యెడల మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరని పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ విజ్ఞప్తి చేశారు.

### శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు

## రమణకు సత్కారం...



**మంగళగిరి అక్టోబర్ 06 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోని పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహం వద్ద నూతనంగా శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమితులైన ఏవీ రమణను సోమవారం మంగళగిరికి చెందిన దేశం తమ్ముళ్లు సత్కరించారు. నాయకులు, ఏవీ రమణకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే వివిధ ప్రోగ్రామ్స్ కు కోఆర్డినేటర్ గా ఉంటూ సమర్థవంతంగా కార్యక్రమాల నిర్వహణకు తోడ్పాటు అందిస్తున్న రమణ సేవలను గుర్తించి పార్టీ, ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమించడం అభినందనీయమన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్నారన్నారు. గతంలో టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యునిగా, హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ గా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు సుఖమంచి గిరిబాబు, టీడీపీ నాయకులు షేక్ ఇంతియాజ్ తదితరులు రమణను సత్కరించిన వారిలో ఉన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం

# పాదయాత్ర చేసిన యర్రబడి సురేష్

**- డిప్యూటీ సీఎం ఆరోగ్యం కోసం దుర్గ గుడిలో ప్రత్యేక పూజలు**

**- పవన్ కళ్యాణ్ ఆరోగ్యమే మాకు శ్రీరామరక్ష...!**

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ లక్ష్యం ప్రతినిధి :**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివారు అంబారుపేట నుండి పాదయాత్ర తో జనసేన నాయకులు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అనారోగ్యం బారి నుండి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టిన సందర్భంగా విజయవాడ కనకదుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందిగామ మండలం అంబారుపేట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు యర్రబడి సురేష్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్యం బారి నుండి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టిన సందర్భంగా జనసేన నాయకుల పాదయాత్ర చేపట్టారు, అంబర్పేట శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం వరకు చేపట్టిన ఈ పాదయాత్రను జనసేన పార్టీ సమన్వయకర్త, కనకదుర్గమ్మ దేవాలయం బోర్డు సభ్యురాలు తంబళ్లపల్లి రమాదేవి ప్రారంభించారు, విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడ కనకదుర్గ గుడి నుండి యర్రబడి సురేష్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జ్వరంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకోవాలని ముక్కున్నామని ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు శ్రీరామ రక్ష, ఆయన త్వరగా కోలుకున్నారని వార్త వినగానే పాదయాత్ర చేపట్టామని దుర్గ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని కోరుకుంటున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా ఇప్పటికే సూపర్ డూపర్ హిట్ అయిందని, అభిమానులను ఆనందపరిచిందని ఆయన పేర్కొన్నారు.




# కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులు ఆలకించిన కలెక్టర్, ఎస్పీ



**గుంటూరు అక్టోబర్ 6 లక్ష్యం ప్రతినిధి**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరిగింది .కలెక్టర్ అన్సరీ య,జాయింట్ కలెక్టర్ శ్రీవత్సవ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా సమస్యలను సావధానంగా ఆలకించారు. పరిష్కార చర్యలకు భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులకు ,సమస్యల పరిష్కారానికి రెఫర్ చేశారు. వివిధ వ్యక్తిగత ,భూ సంబంధమైన సంక్షేమ సంబంధమైన, సమస్యలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు విన్నవించారు. మండల స్థాయిలో తమ సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. ఆయా సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేసి సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యలను ఎస్పీ జిందాల్ తో పాటు ఏఎస్పీలు పరిష్కార చర్యలకు సన్నద్ధమయ్యారు. ప్రతి ఒక్కరి సమస్యను ఆలకించారు. తమ తమ కేసుల్లో జరిగిన అన్యాయాలను బాధితులు ఎస్పీకు మొరపెట్టుకున్నారు. తమతమ కేసుల ను సమగ్రంగా విచారించి న్యాయం చేయాలని అభ్యర్థించారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజా సమస్యల స్వీకరణ జరిగింది. రోడ్లు. డ్రైన్లు. వీధి దీపాలు, కలుషిత మంచినీరు వంటి సమస్యలపై బాధితులు ఫిర్యాదులు చేశారు.

# ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదల చేయాలి -ఎమ్మార్పీఎస్ఎస్

**- ఉమ్మడి గుంటూరు జిల్లాల అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ**

**నరసరావుపేట అక్టోబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ రోజు పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్ నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక నందు ఎస్సీ కార్పొరేషన్ రుణాలను వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కృతుక శుక్ల కి అర్జీ ఇవ్వటం జరిగినది, స్పందించిన కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎస్సీ కార్పొరేషన్ రుణాలను అమలు చేసే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరముల క్రితం వెనక్కి వెళితే ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ అంటే లక్ష కు 50,000 సబ్సిడీ అందేది అలాంటి రోజులు ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఎస్సీలకు అన్యాయం జరుగుతూనే ఉంటుంది ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ రుణాలను, బ్యాంకు ద్వారా రాష్ట్ర ప్రభుత్వము ఇప్పించే విధంగా చూడాలని ఆరోజు లక్షక 50 వేలు సబ్సిడీ రుణాలను బ్యాంకు లోను ఇవ్వకపోయినా రెండు లక్షలు లోను పెట్టుకుంటే లక్ష రూపాయలు సబ్సిడీగా మిలిగాయి అలాంటి రోజులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పూర్తిగా కనుమరుగు అయిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆయన రాసిన రాజ్యాంగాన్ని కూడా ఎస్సీ కార్పొరేషన్ రుణాలను సబ్సిడీ కింద అందించే రుణాలను ఇవ్వకపోవడం చాలా దారుణమైన పరిస్థితి ఏర్పడింది ఇంకా రానున్న రోజుల్లో ఎస్సీ కార్పొరేషన్ తీసే ప్రమాదం ఏర్పడే ఎక్కువగా కనిపిస్తుంది దానిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము ఎస్సీ,ఎస్టీ,సబ్సిడీ లోన్లను వెంటనే విడుదల చేయాలని ఎస్సీలకు అండగా నిలవాలని




ఎమ్మార్పీఎస్ఎస్ ఉమ్మడి గుంటూరు పల్నాడు జిల్లా తరఫున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపోగు రమణ రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ఎస్ కార్యకర్తలు శేషు, ఫ్లాంకిన్, రమేషు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాలు,గ్రామాల(అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం-కన్నా



**సత్తెనపల్లి,అక్టోబర్ 6(లక్ష్యం న్యూస్):**
పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శాసనసభ్యులు కన్నా ప్రారంభించారు. పట్టణాలు,గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కన్నా తెలిపారు.ఐదేళ్లపాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత మళ్లీ మన పట్టణాలు పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయని కన్నా తెలియజేశారు.గత ప్రభుత్వంలో ఎక్కడా కూడా ఒక్క నిర్మాణం కూడా జరగలేదని తెలిపారు.సత్తెనపల్లి పట్టణం 19వ వార్డు నందు ఎన్నో ఏళ్లుగా సమస్యగా మిగిలిన బ్రిడ్జిని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా స్మశాన వాటిక వద్ద మేజర్ స్ట్రోమ్ వాటర్ డ్రెన్ పై 25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కల్వర్టు మరియు వింగ్ వాల్స్ నిర్మాణాన్ని, నరసరావుపేట రోడ్ టీ టైం పక్కన 23వ వార్డు నందు 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మెటల్ రోడ్డును శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, పట్టణ,వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...


**అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న కన్నా..**

# నందిగామ మున్సిపాలిటీలో వార్డుల పెంపు - పారదర్శకంగా సాగిన ప్రక్రియ.

**-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**







సోమవారం నాడు నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ బాబు జగ్జీవన్ రామ్ బిల్డింగ్ నందు జరిగిన అత్యవసర సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో నందిగామ మున్సిపాలిటీ వార్డుల విభజనపై కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రస్తుతం నందిగామ పట్టణం 7.28 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సుమారు 54,830 మంది జనాభాతో ఉన్నది. వీరిలో 36,388 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. నగర పంచాయతీ స్థాయి నుంచి ఇటీవల గ్రేడ్%-%2 మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిన నందిగామలో ఇప్పటివరకు 20 వార్డులు ఉండగా, జనాభా పెరుగుదల దృష్ట్యా వీటిని 28 వార్డులుగా విభజించే ప్రతిపాదన ఆమోదం పొందింది.ప్రస్తుతం ప్రతి వార్డులో సగటుగా 1,500–1,600 ఓట్లు ఉండగా, తాజా నిబంధనల ప్రకారం ఒక్కో వార్డులో 1,150–1,400 ఓటర్లు మాత్రమే ఉండాలి. ఈ కారణంగా వార్డుల పెంపు అవసరమైందని సమావేశంలో వెల్లడించారు.ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ %-% "నందిగామ పట్టణ అభివృద్ధి దిశగా ఇది కీలకమైన అడుగు. పారదర్శకంగా పని చేస్తూ ప్రతి దశలోనూ ప్రజలకు సమాచారం అందించాము. అన్ని నోటీసు బోర్డుల ద్వారా ప్రజలకు వివరాలు తెలియజేశాము. ఈ ప్రక్రియకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి వార్డుల పెంపు ప్రతిపాదనను అధికారికంగా సమర్పించనున్నట్టు ఆమె తెలిపారు. ఈ నిర్ణయంతో నందిగామ మున్సిపాలిటీ భవిష్యత్తు ఎన్నికలు 28 వార్డుల ఆధారంగా జరగనున్నాయని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు



**గుంటూరుఅక్టోబర్ 6 లక్ష్యం ప్రతినిధి** ప్రజా సేవలో ఉన్నత పదవులతో నిండు నూరేళ్లు ఎమ్మెల్సీ అప్పి రెడ్డి వర్ధిల్లాలని జిల్లావైయస్సార్ కాంగ్రెస్ నాయకులు ,నగర వైసిపి కార్పొరేటర్లు ఆకాంక్షించారు. ఎన్టీఆర్ స్టేడియం వైసీపీ కార్యాలయంలో సోమవారం అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేంద్ర ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుస్తువులు పంపిణీ చేశారు. అనంతరం భారీ కేక్కట్ చేసి అభిమానులతోకేక్ పంచుకున్నారు .వైసీపీ నాయకులు రాతంచెట్టి సీతారామాంజనేయులు, గులాం రసూల్ ,సురేంద్ర పలువురు కార్పొరేటర్లు. మహిళ నాయకులు అప్పిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. గత వారం రోజులుగా జన్మదిన వారోత్సవాలు నిర్వహించి సమాజ సేవకు ముందుకు వచ్చామన్నారు. పుట్టినరోజు దేవస్థానంలో గడపడం అప్పిరెడ్డికి అనవాయితీ అని ,ఆయనను ఆదర్శంగా ఇతర పార్టీ నేతలు తీసుకోవాలని వైసిపి నేతల పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ గెలిచి సీఎం జగన్ ముఖ్యమంత్రిగా ,అప్పిరెడ్డినీ మంత్రిగా చూడాలని, ఆయురారోగ్యాలతో, ఉన్నత పదవులతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైసీపీ నేతలు ఆకాంక్షించారు.

# భోజనమును అందజేస్తున్న హాస్పిటల్ సిబ్బంది..

**- భరతమాత అన్నప్రసాద వితరణ పథకానికి కటకం వారి ఆర్థిక సహాయం**



**సత్తెనపల్లి,అక్టోబర్ 6(లక్ష్యం న్యూస్):**
731 వ రోజు భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం సాంబశివరావు ఆర్థిక సహాయంతో సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో నిరుపేద ఔట్ పేషెంట్ లకు బోజన ప్యాకెట్లను పంపిణీ చేయటం జరిగింది.పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిరుపేద రోగులకు కటకం సాంబశివరావు ఆర్థిక సహాయంతో వారి తల్లిదండ్రులు అయిన కీర్తిశేషులు కటకం సత్యనారాయణ ధర్మపత్ని వెంకట నరసమ్మల జ్ఞాపకార్థం, వారి పవిత్ర ఆత్మకు సద్గతులు కలగాలని భోజన ప్యాకెట్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో ఫిజియోథెరపీ డాక్టర్లు కరుణాకర్, జీవన జ్యోతి చేతులమీదుగా భోజనం అందించటం జరిగింది. ఈ సందర్బంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఈనాటి దాతలకు, వారి కుటుంబ సభ్యులకు, ఈనాటి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# అశోక్ నగర్ లో ఘనంగా

## ఆర్.ఎస్.ఎస్ శత జయంతి ఉత్సవం




**గుంటూరు సెప్టెంబరు 6 న్యూస్ ::**
దేశ వ్యాప్తంగా నగర బస్తీలలో జరుగుతున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలు స్థానిక అశోక్‌నగర్ నాలుగో లైను లోని వినాయకుని దేవస్థానం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా ఆర్.ఎస్.ఎస్ నుండి వక్తగా విచ్చేసిన కాకాణి పృద్వీరాజ్ గారు ప్రసంగిస్తూ ..డాక్టర్ హెడ్గేవార్ సంకల్పం నుండి రూపుదిద్దుకున్న సంఘ్ "దేశ స్వాతంత్ర పోరాటం తోనే ఆగిపోక,ప్రపంచంలో భారతావనిని అగ్రభాగాన నిలిపేందుకు ..వటవృక్షంలా శాఖోపశాఖలుగా విస్తరిస్తూ.. వ్యక్తి నిర్మాణంగావిస్తూన్నదని అన్నారు.
ఈ సందర్భంగా దివ్యాంగుల అఖిల భారత వేదిక: సక్షమ్ ప్రాంత కార్యదర్శి విప్పర్ల విజయరామారావు,జిల్లా కార్యదర్శి పెనుగొండ అరవింద్ ల ఆధ్వర్యంలో దివ్యాంగులకు బట్టలు,యిస్త్రీ పెట్టెలు పంపిణీచేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ నేతలు..,బీజేపీజిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు.,రాష్ట్రకార్యవర్గసభ్యులు ఈదరశ్రీనివాసరెడ్డి.,జిల్లా ప్రధానకార్యదర్శి భజరంగ్ రామకృష్ణ.,న్యాయవాది గూడురిరాంబాబు.,యోగ శిక్షకులు మర్రిశంకరరావు.,అంకరాజు నరసింహారావు.,శశాంక్ ., స్థానిక శాఖ స్వయంసేవకులు,ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ మాదిరిగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి




**గుంటూరు అక్టోబర్ 6 లక్ష్యం ప్రతినిధి**
జనాభాలెక్కల సేకరణలో కులగణన చేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. కొత్తపేట మల్లయ్య లింగం భవన్ లో పార్టీ నేతలు అరుణ్ కుమార్.అంజిబాబు. హనుమంతరావు తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. బీసీలకు తెలంగాణలో మాదిరిగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు .ఆదిశగా దేశవ్యాప్తంగా బీసీలను చైతన్య పరుస్తున్నామని చెప్పారు .అందులో భాగంగా మంగళవారం కొత్తపేట మల్లయ్య లింగం భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందన్నారు. సిపిఐ నేతలతో పాటు బీసీ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని అజయ్ కుమార్, మాల్యాద్రి కోరారు.

# తూర్పు లో.వైభవంగా వడ్డప్రోలమాంబ అమ్మవారి ఉత్సవం



**గుంటూరు అక్టోబర్ 6లక్ష్యం ప్రతినిధి**
పాత గుంటూరు పోలీస్ స్టేషన్ కుడలిలోని శ్రీ వడ్డప్రోలమాంబ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రోత్సవ అన్నదాన ప్రసాద వితరణ పూజలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే నసీర్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.రెల్లి కుల సంఘ పెద్దలతోపాటు ఉత్సవ కమిటీ నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థ ప్రసాదాలు సేకరించి ధరించారు ఎమ్మెల్యే నసీర్ అన్నదాన ప్రసాద వితరణను ప్రారంభించారు. అమ్మవారి పూజలు పాల్గొని తరించారు .ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు నిమ్మకాయల శివ కిషోర్. జనసేన నేత ఎర్రి సాయి తదితరులు వడ్డమాంబ అమ్మవారి ఉత్సవ మహి మహిమ విశేషాలను వివరించారు?

# విద్యుత్ రంగ సంస్థలో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ.




**నరసరావుపేట అక్టోబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట లోని స్థానిక విద్యుత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి నిరవధిక సమ్మె పోస్టర్ను రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్ బంగారయ్య సారథ్యంలో ఆవిష్కరించారు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు సుదీర్ఘకాల సమస్యలను తక్షణమే తీర్చకపోతే జేఏసీ నాయకత్వంలో సమ్మె తథ్యం అని సమ్మె కాలంలో విద్యుత్ వాడకం దారులకు జరిగే అసౌకర్యానికి యాజమాన్యమే బాధ్యత వహించాలని రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్ బంగారయ్య తెలిపారు

## ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయనిధి

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు అక్టోబర్ 6 లక్ష్యం ప్రతినిధి**
ఆరోగ్యంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పయనిస్తుందని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. సోమవారం పొన్నూరు రోడ్ లోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. 16 మందికి సుమారు 25 లక్షల రూపాయల విలువైన చెక్కులను వేరువేరుగా అందజేశారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడారు .తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు నాలుగు కోట్లకు పైగా రోగ బాధితులకు చెక్కుల పంపిణీ జరిగిందన్నారు. పేదల ఆరోగ్య భీమా రక్షణకు 25 లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానీ దేనని అన్నారు. ప్రతి కుటుంబ ఆరోగ్య భద్రతకు సీఎం చంద్రబాబు భరోసా ఇస్తున్నారని వివరించారు .రోగుల కుటుంబీకులకు ఎంఎల్ఏ నజీర్ చెక్కులు పంపిణీ చేశారు.

## స్వచ్ఛ ఉత్తమ అంగన్వాడిగా కొవ్వలి అంగన్వాడి కేంద్రం ఎంపిక



**దెందులూరు అక్టోబర్ 6 (లక్ష్యం)**
కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉత్తమ అంగన్వాడి కేంద్రంగా దెందులూరు మండలం కొవ్వలి కోడ్ నెంబర్ 159 నీ ప్రభుత్వం ఎంపిక చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా ఉంచుతూ తడి చెత్తా, పోడి చెత్తా లను వేరువేరుగా ఉంచడంతో వంటశాలను మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచినందుకు గాను ఈ అవార్డును ప్రభుత్వం అందించిందని పెదపాడు సిడిపిఓ పోతునూరు సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి కొవ్వలి అంగన్వాడి టీచర్ దేవి తెలిపారు.

# వడ్డే ఓబన్న పోరాటం స్ఫూర్తిదాయకం



**గుంటూరు అక్టోబర్ 6 లక్ష్యం ప్రతినిధి**
భారత అవని స్వాతంత్రం కోసం సమరసింహ పోరాటం చేసిన మహాయోధుడు వడ్డే ఓబన్న అని ఎమ్మెల్యే నసీర్ ,వడ్డెర సంఘం జిల్లా నేతలు చల్ల ఆంజనేయ ప్రసాద్ ,వేముల శ్రీను అన్నారు. సోమవారం పొన్నూరు రోడ్ లోని ఎమ్మెల్యే నసీర్ కార్యాలయంలో ఓబన్న 179వ వర్ధంతి కార్యక్రమం జరిగింది .కార్యక్రమంలో వడ్డెర సంఘం నేతలు బి సోమయ్య, చిన్న బుజ్జి ,కిరణ్ ,బీసీ నేత సంకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే నసీర్ తో పాటు వడ్డెర సంఘ నేతలు, బీసీ సంఘాల నాయకులు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న అలుపెరుగని పోరాటం సాగించారని కొనియాడారు. ఆయనను, నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పాటుపడ్డారని గుర్తు చేశారు. ఓపన్న బాటలో అందరం పయనిద్దామని ఎమ్మెల్యే నసీర్, ఆంజనేయ ప్రసాద్ ,వేముల శీను పిలుపునిచ్చారు.

## డాక్టర్ సింగరాజు సాయికృష్ణ జన్మదిన వేడుకల్లో కన్నా...



సత్తెనపల్లి,అక్టోబర్ 6(లక్ష్యం న్యూస్): నరసరావుపేట మెయిన్ రోడ్డు నందు గల సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,వార్డు, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు..

# పాత క్షయ వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్

**తెనాలి అక్టోబర్06(లక్ష్యంన్యూస్)**
మండలం లోని కఠెవరంలో గ్రామంలో గతంలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకున్న క్షయ వ్యాధిగ్రస్తులకు ( ఓల్డ్ టీ.బి. పేషెంట్స్ ) స్క్రిన్నింగ్ చేయడం జరిగినది. పాత క్షయ వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ చేయటానికి ఎయిమ్స్ నుండి జూనియర్ రెసిడెంట్ డాక్టర్ విగ్నేష్ గతంలో ఊపిరితిత్తులకు సంబంధించిన క్షయ వ్యాధికి చికిత్స తీసుకున్న క్షయ వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ విగ్నేష్ మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారికి రోగనిరోధక శక్తి లోపించటం వలన మరల క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉంది గనుక గత రెండు సంవత్సరముల నుండి మందులు వాడిన క్షయ వ్యాధిగ్రస్తులకు మరల స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని తెలియజేసారు. టి.బి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ సెంట్రల్ టీబి డివిజన్ గైడ్ లైన్స్ ప్రకారం క్షయ వ్యాధికి చికిత్స పూర్తి చేసిన తర్వాత ప్రతి ఆరు నెలలకు క్షయ వ్యాధిగ్రస్తులకు రెండు సంవత్సరాల పాటు స్క్రీనింగ్ చేయాలని అందులో భాగంగా గత మూడు రోజుల నుండి తెనాలి, పరిసర ప్రాంతంలో పాత క్షయ వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి. ఝాన్సీ లక్ష్మి ,ఏఎన్ఎం జే. శివకుమారి, ఆశా కార్యకర్తలు బి.స్వాతి, జి రత్నజ్యోతి, కే రమాదేవి, పాత క్షయ వ్యాధిగ్రస్తులు, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కొమ్మారెడ్డి వారి సేవాగుణం ఎంతో అభినందనీయం

## దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్

**దెందులూరు, అక్టోబరు 6 :(లక్ష్యం)**
"కొమ్మారెడ్డి" వారి సేవాగుణం ఎంతో అభినందనీయం అని, వారి తాత ముత్తాతల నుంచి వస్తున్న సేవ గుణాన్ని ఆదర్శంగా తీసుకుని సాటి మనుషులకు సాయం చేయటం కోసం, పోతునూరు గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు ముందు ఉండే నిగర్వి, మానవతా మూర్తి కొమ్మారెడ్డి రాంబాబు అని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకుని మరెంతో మంది ప్రముఖులు ప్రభుత్వం చేపట్టిన %ూ%4 కార్యక్రమంలో భాగం అయ్యి సమాజ ప్రగతికి దోహదపడాలని కోరుతున్నాను అని , అదే విధంగా దెందులూరు మండలం లోని పోతునూరు గ్రామం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న గ్రామమని ఈ గ్రామం నుంచి పలువురు మంత్రులుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని , గత వైసిపి ప్రభుత్వం లో ఎన్ని వేధింపులు పెట్టినా కూడా వాటిని తట్టుకొని ఎదిరించి నిజాయితీ వైపు నిలబడిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి కూడా పోతునూరు గ్రామానికి చెందిన వారే అవడం ఎంతో గర్వకారణం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.
దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో కొమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీ. శే. కొమ్మారెడ్డి సదాశివరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొమ్మారెడ్డి రాంబాబు ఆర్థిక సహకారంతో రూ.50 లక్షల రూపాయలను వెచ్చించి పోతునూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మించిన అదనపు భవనం (మల్టీపర్పస్ హాల్) మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ లోని సైకిల్ స్టాండ్, సహా నూతనంగా ఏర్పాటు చేసిన పలు మౌలిక సదుపాయాలను కార్యక్రమ విశిష్ట అతిథి, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభి తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమా విశిష్ట అతిథి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ "పోతునూరు గ్రామ అభివృద్ధిలో కొమ్మారెడ్డి వారి ముద్ర ఎప్పుడూ ఉంటుంది అని ఏ అంశం ఉన్నా కూడా దానికి అండగా ఉంటామంటూ తమ తాత ముత్తాతల నుంచి కూడా పోతునూరు గ్రామానికి తమ కుమార్ రెడ్డి కుటుంబం అన్ని విధాల అండగా నిలుస్తుందని రాబోయే రోజుల్లో కూడా అన్ని అండగా ఉంటామని కొమ్మారెడ్డి పట్టాభి తెలిపారు. పోతునూరు లోని స్థానిక చెరువు ప్రక్షాళనకు అత్యాధునిక



టెక్నాలజీని ఉపయోగించి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమం చేపడతామని తెలిపారు. తమకు పోతునూరు గ్రామం తో ఉన్న బంధం ఎప్పటికీ తగ్గిపోదు అని , అదే విధంగా తాము ఎంతగానో అభిమానించే ఎమ్మెల్యే దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని ,దెందులూరు నియోజకవర్గ అభివృద్ధిలో ఎంతో డైనమిక్ గా సహేతుకమైన కారణాలతో ఆవేశపడే తత్వం తనకు, చింతమనేనికి ఉందని, మంచి కోసం పోరాడే నైజం చింతమనేని సొంతమని స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి తెలిపారు. అదేవిధంగా కొమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కార్యక్రమ దాత కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ సొంత గ్రామానికి సాయం చేయటం పెద్ద గొప్పగా తాము భావించటం లేదనీ, ఒకప్పుడు పోతునూరు గ్రామ సెంటర్ లో పశువుల ఆసుపత్రి ఉండేది కానీ మనుషుల ఆసుపత్రి ఉండేది కాదు అని, ఆ సందర్భంలో సైతం తమ కుటుంబ సభ్యులు చొరవ చూపించి అధికారులను ఒప్పించి పోతునూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పోతునూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల్లో క్రీడలను ప్రోత్సహించే విధంగా స్కూల్ గ్రౌండ్లో షటిల్ కోర్టులు వంటివి డెవలప్ చేసి విద్యార్థుల్లోని క్రీడాలను ప్రోత్సహిస్తామని, తాము ఈఊరి నుంచి వెళ్ళి 50 ఏళ్లు అయినా కూడా మా సొంత వూరు ఇదే అని తెలిపారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పోతునూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన అదనపు భవనం ద్వారా ఆసుపత్రిలో అదనపు బెడ్స్ వచ్చే అవకాశం ఉందని ఇది స్థానిక గ్రామ ప్రజల వైద్య సేవలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాత కుమారుడు దాత రాంబాబు ఒక్క పోతునూరు గ్రామానికి సేవలు అందించడం కాకుండా ఎక్కడ ఎవరికి కష్టం ఉన్నా కూడా ప్రజలకు తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందిస్తూ అండగా నిలుస్తుంటారని వారి సేవా తత్వం ఎంతో అభినందనీయమని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ సమయంలో పోలవరం నియోజకవర్గంలో రెండుసార్లు వరదలు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో పోలవరం నియోజకవర్గంలోని ప్రజలకు సైతం పాలు కూరగాయలు వంటి నిత్యవసర సరుకులు అందించడానికి తమ అభ్యర్థన మేరకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి అక్కడి ప్రజలకు సైతం అండగా నిలిచిన వ్యక్తి కొమ్మారెడ్డి రాంబాబు అని తెలిపారు. అదేవిధంగా రాజకీయాల్లో ఎంపీ స్థాయి అర్హత కలిగిన వ్యక్తి కొమ్మారెడ్డి రాంబాబు ని అన్నారు. అదేవిధంగా పోతునూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి లోపే షటిల్ కోర్టు నిర్మాణం జరిగేలాగా చర్యలు చేపడతామని మరోవైపు పోతునూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 అదనపు బెడ్స్ తో వైద్య సేవలు కొనసాగేలా చర్యలు చేపడతామని తెలిపారు.పోతునూరు గ్రామంలో పుట్టి ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని పోతునూరు గ్రామం ఎంతో ప్రాధాన్యత కలిగిన గ్రామమని అటువంటి గ్రామ సాంప్రదాయాన్ని విలువలను కొనసాగించాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందని తెలిపారు. పోతునూరు ఉండ్రాజవరం రోడ్డు అధ్వానంగా ఉందని, అందుకు కలెక్టర్ తో మాట్లాడి కోటి యాభై లక్షలు రూపాయలతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఏలూరు నుంచి మొదలుపెట్టి మల్కాపురం కొవ్వలి వరకు తన హయాంలో రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని అదేవిధంగా పోతునూరుకు రోడ్డు అండ్ సంధానంతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను సైతం చేపడుతూ గ్రామ అభివృద్ధికి తాను సైతం అన్ని విధాల అండగా ఉంటున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాత కొమ్మారెడ్డి రాంబాబు ని, వారి కుటుంబ సభ్యులను, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి ని, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పలు కార్పొరేషన్ లో డైరెక్టర్లు అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంగళగిరి పట్టణంకు చెందిన ఇద్దరికి ఎల్వోసీ చెక్కులు పంపిణీ

## - మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో చెక్కులు పంపిణీ చేసిన నాయకులు

మంగళగిరి అక్టోబర్ 06 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి) అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్వోసీ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు సోమవారం బాధితులకు అందజేశారు. ఎన్సీసీ రోడ్డుకు చెందిన కొండా శ్రీనుకు రూ. 2 లక్షలు, బాపూజీ నగర్‌కు చెందిన నాగేళ్ల మణికంఠకు రూ. లక్షా 20 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) చెక్కులను అందజేశారు.



ఎల్వోసీ చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, రాష్ట్ర పద్మశాలియ సాధికార కమిటీ సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ, 24వ



వార్డు అధ్యక్షులు గంజి చంద్రశేఖర్, శ్రీలక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గుంటి నాగరాజు, వడిశా నరేష్, నక్కా రాజశేఖర్, కనకరాజు, మరి ఏసుబాబు, పిన్నిబోయిన నరేంద్ర, వెలుగోటు అన్నపూర్ణమ్మ, దామర్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారాన్ని

## తన బాధ్యతగా ప్రజా ప్రభుత్వం భావిస్తుంది.. ప్రత్తిపాటి

### - ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్**
ప్రజల సమస్యలతో పాటు, వారి బాధలు, ఇబ్బందుల పరిష్కారాన్ని కూటమిప్రభుత్వం తన బాధ్యతగా భావిస్తుందని, ప్రజాప్రభుత్వం అధికారంలో ఉండబట్టే ప్రజలు స్వేచ్ఛా, సంతోషాలతో ప్రశాంతంగా జీవిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఏనాడూ ప్రజల ముఖంచూడటానికి కూడా ఇష్టపడలేదని, వారి సమస్యలు, కష్టాలు వినడం ఇష్టం లేకనే ఆయన ఐదేళ్లపాటు పరదాలు, పోలీసుల చాటునుంచే పాలన సాగించాడన్నారు.సోమవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. టిడ్కో ఇళ్లలో నివాసముండని వారి కేటాయింపులు రద్దు చేసి, అర్హులైన ఇతరులకు ఇళ్లు కేటాయించండి పట్టణంలోని పేదలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను పాడుపెట్టకుండా లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో ఆ ఇళ్లను అర్హులైన ఇతరులకు కేటాయిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని చెప్పారు. తమకు ఇళ్లు ఇప్పించాలని కోరుతూ వచ్చిన అర్జీలపై ప్రత్తిపాటి పై విధంగా స్పందించారు. గ్రామాలు, పట్టణాల్లోని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం త్వరలోనే స్థలాలు కేటాయిస్తుందన్నారు. దీపావళి నాటికి 3 లక్షల గృహ ప్రవేశాలు జరగాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, అధికారులు గృహప్రవేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, వారికి అవసరం లేని ఇళ్లను సద్వినియోగం చేసుకునే ఇతరులకు కేటాయించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు.

**పారిశుధ్య, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి..**

వర్షాకాలంలో తలెత్తే సీజనల్ వ్యాధులు, ఇతర రోగాల వ్యాప్తి నిరోధానికి అధికార యంత్రాంగం శ్రద్ధతో పనిచేయాలని, పట్టణ, గ్రామ వీధుల్లో నిరంతరం బ్లీచింగ్, ఫాగింగ్ చేయించాలని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. డయేరియా, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో ఎరువుల సమస్య లేదని, వైసీపీ నేతలు కావాలనే లేని సమస్యల్ని ఉన్నట్టుగా చిత్రీకరించి ప్రజల్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.



ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

మంగళవారం, 7-10-2025

# చంద్రబాబుకు ఇచ్చిన మాటకు కట్టుబడి

## రవికుమార్ పార్టీ గెలుపునకు శ్రమించారు.. ప్రత్తిపాటి

-రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ గా మందలపు రవికుమార్ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్**

నిబద్ధత, నిజాయితీలతో కూడిన ఒక పట్టుదలతో మందలపు రవి తెలుగుదేశం గెలుపులో చురుకైన పాత్ర పోషించారని, అమెరికా నుంచి వచ్చిమరీ పార్టీకోసం పనిచేయడం ఆయన పనితీరుకు నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణలో భాగంగా మందలపు రవికుమార్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. విజయవాడ భవానీపురంలోని హరిత బెర్మ్ పార్క్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి, రవికుమార్ ను సన్మానించి, ఆయనకు అభినందనలు తెలియచేశారు. ప్రమాణ స్వీకారంలో ప్రత్తిపాటి తో పాటు కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.

**రవికుమార్ భవిష్యత్ లోఉన్నతపదవులు చేపట్టాలి**

చంద్రబాబుకు ఇచ్చిన మాటకు కట్టుబడి రవికుమార్ పార్టీ గెలుపునకు ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్నికల సమయంలో 35 నియోజకవర్గాలకు కోఆర్డినేటర్ గా వ్యవహరించిన రవికుమార్, అన్నివర్గాల వారిని సమన్వయం చేసుకొని ముందుకు సాగారన్నారు. నేడు సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ గా ఆయన చేపట్టిన బాధ్యతలు, ఆయన రాజకీయ ఎదుగుదలలో కేవలం తొలిమెట్టేనని, భవిష్యత్ లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

# కె జి హెచ్ లో గిరిజన బాలికలను

## పరామర్శించిన సిపిఐ నేతలు



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 6**

పార్వతీపురం మణ్యం జిల్లా కురపాం గిరిజన బాలికలు పచ్చకామెర్ల బారిన పడటం దురదృష్టకరమని, ఇద్దరు పిల్లలు చనిపోవడం విచారకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ శాసనసభ్యుడు కె రామకృష్ణ అన్నారు. సోమవారం సిపిఐ నాయకులతో కలిసి కె జి హెచ్ లో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చనిపోయారని మంత్రి ప్రకటించలేదని,చనిపోయిన బాలికల కుటుంబాలకు రూ. 10 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని,బాత్ రూమ్స్, పరిసరాలు బాగోలేని కారణంగా పిల్లలు అశ్వస్థత కు గురయ్యారని అర్థం అవుతుందని,గిరిజన పిల్లలకు ఇలా జరగడం గుణపాఠంగా తీసుకోవాలని భవిష్యత్తు లో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చంద్రబాబు విద్యా వ్యవస్థను గాలికి వదిలేస్తున్నారని,మెడికల్ కాలేజీలు కూడా ప్రైవేటుకు ఇస్తున్నారని,విద్య, వైద్య రంగాలను ప్రైవేటు వారికి అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందని, చంద్రబాబు మైండ్ సెట్ మార్చుకోవాలని,ఇంకొన్ని సంవత్సరాలు చంద్రబాబు సీఎం గా ఉంటే ప్రభుత్వమే ప్రైవేట్ అయిపోతుందని అన్నారు. హాస్టల్స్ లో సౌకర్యాలు లేకపోవడం వలనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరుతున్నామని తెలిపారు. ఆసుపత్రిలో చేరిన పిల్లల కుటుంబాలకు రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రామకృష్ణ గారితో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎ విమల, ఎం పైడిరాజు, కె జి సీహెచ్ ఏఐటీయూసీ నాయకులు జె డి నాయుడు, కె సత్యనారాయణ, పి చంద్రశేఖర్, ఎన్ నాగభూషణం, సి ఎన్ క్షేత్రపాల్, ఆర్ శ్రీనివాసరావు,ఎ ఐ ఎస్ ఎఫ్, ఎ ఐ వై ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన

## పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణా రావు ఐపిఎస్

- ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 122 ఫిర్యాదులు అందాయి
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు







**నరసరావుపేట అక్టోబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట టౌన్ లోని వంశీ హైట్స్ అపార్ట్మెంట్ ను మూడవత నాగేశ్వరరావు నాయక్ అమ్ముతాను అనగా ఫిర్యాదు అయిన పంగులూరి ప్రదీప్ అడ్వాన్స్ కింద ది.16.11.2024 వ తేదీన ఫోన్పే ద్వారా 50,000/- పంపినట్లు, అయితే ఫిర్యాది అయిన పంగులూరి ప్రదీప్ ఐదవ ఫ్లవర్ కనుక డివియేషన్ పెనాల్టీలు ఎక్కువగా ఉంటాయి,కావున మూడవ ఫ్లవర్ లో ప్లాట్ కొనుగోలు చేసినట్లు ఫిర్యాదు ఇచ్చిన అడ్వాన్స్ 50వేల రూపాయలు ఇవ్వమనగా మూడవత నాగేశ్వరరావు నాయక్ మొదట ఇస్తాను అని ప్రస్తుతం నేను ఇవ్వను మీకు దిక్కున చోట చెప్పుకో అంటూ ఇబ్బంది పెడుతున్నందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట పట్టణానికి చెందిన ఝాన్సీ రాణి(ఫిర్యాది) భర్త అయిన ఆది బాబు 2020వ సంవత్సరంలో కరోనా కారణంగా చనిపోయినట్లు, గతంలో చిలకలూరిపేట టౌన్ చాకలి కాలనీ వద్ద పురుషోత్తమ పట్టణ గ్రామ సర్వే నెంబరు 7/1 లో 6 సెంట్లు స్థలము కొయ్యలగుంట కోటి వీరయ్య వద్ద కొనుగోలు చేసి ఫిర్యాది పేరుమీద ది.02/07/1984 రిజిస్టర్ విక్రయపత్రం పొందినట్లు, ఫిర్యాది భర్త మరణానంతరం ఫిర్యాది కి ఆరోగ్య సరిగా లేనందున ఆ స్థలం వద్దకు వెళ్లినట్లు, సుమారు రెండు నెలల క్రితం వెళ్లి చూడగా ఎటువంటి హక్కు, స్వాధీనం లేకుండా ఆక్రమించి బాణావత్ కోటి నాయక్ ఏ బాణావత్ కోటేశ్వరరావు నాయక్ నిదానం పాటి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గుడి నిర్మించి, బోర్డు పెట్టినట్లు ఇది ఏమని వారిని ఫిర్యాదు మరియు కొంతమంది పెద్ద మనుషులు వెళ్లి అడగగా బాణావత్ కోటి నాయక్ మరియు అతని బంధువు సరియైన సమాధానం చెప్పకుండా కుల దూషణ కేసు పెడతానని బెదిరిస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామానికి చెందిన సూరాబత్తుల రామారావు అను అతను నరసరావుపేట కు చెందిన పాతూరి సుబ్బారావు వద్ద ప్రైవేట్ చిట్టి 5,00,000/- రూపాయలు 25 నెలల పాటు వేసినట్లు, ఆగస్టు 2023 సమయం లోనే చిట్టి సమయం పూర్తి అయినట్లు, ఫిర్యాదు చివరి చీటీ తీసుకున్నట్లు, చీటీ అయిపోయి రెండు సంవత్సరాలు అయినా కూడా చీటీ తాలూకా డబ్బులు ఇవ్వనందుకు గాను మధ్యలో ఇద్దరు మనుషులను పంపించి అడిగించగా అదిగో ఇదిగో ఇస్తానని కాలయాపన చేస్తుండటంతో ఫిర్యాది బాలయ్య నగర్ లోని వారి పాఠశాల వద్దకు వెళ్లి డబ్బులు అడగగా వారు ఫిర్యాదు డబ్బులు ఇవ్వకపోగా ఫిర్యాదు మీదకు వచ్చి దుర్భాషలాడినట్లు, చేతనంది చేసుకో అంటూ రెండవసారి నా వద్దకు వచ్చి డబ్బులు అని అడిగితే నీ సంగతి తేలుస్తాను అని బెదిరించినందుకు గాను చట్ట ప్రకారం చర్యలు తీసుకొనవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామానికి చెందిన బాదరబోయిన తిరుపతి రావు అను అతనికి చిత్తూరు నందు నివాసం ఉంటున్న %దీ%. రమేష్ అను అతను ఫిర్యాది కి సాఫ్ట్వేర్/ బయో మెడికల్ ఇంజనీర్ గా ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 6,60,000/- రూపాయలు రెండు ఖాతాల ద్వారా చెల్లించినట్లు, ఉద్యోగం గురించి అడిగితే కాలయాపన చేస్తూ ఇబ్బంది పెట్టడం వలన డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినట్లు, అందుకు గాను బి.రమేష్ యాక్సిస్ బ్యాంక్ చెక్కులు ఇచ్చి నీ డబ్బులు నీకు ఇస్తాను అని ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. రొంపిచర్ల మండలం పరగటి చర్ల గ్రామానికి చెందిన తిమ్మనపల్లి శివశంకర్ నకు నరసరావుపేట బరంపేట కు చెందిన సిరంగి.రవికాంత్ అను అతనితో పరిచయం ఉన్నట్లు, ఒకరోజు రవికాంత్ ఫిర్యాది తో ఫోన్ అవసరమైనది, నాకు సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నది, నా పేరు పై %జువీ×% రూపంలో బజాజ్ ఫైనాన్స్ నందు ఇప్పించమని, 15,000/- రూపాయల లో ఫోన్ తీసుకుంటాను అనగా మొబైల్ షాప్ వద్దకు వెళ్లి ఫిర్యాది తన ఆధారాలు మొత్తం ఇచ్చి వేలిముద్ర ఆన్లైన్ చేసి బాడుగ ఉందని చెప్పి వెళ్ళిపోగా సిరంగి.రవికాంత్ 15 వేల రూపాయల ఫోను బదులు లక్ష రూపాయల ఐ ఫోన్ తీసుకున్నట్లు, ఒక నెల సక్రమంగా కట్టి మరుసటి నెల నుండి కట్టకపోయేటప్పటికి బజాజ్ ఫైనాన్స్ వారు ఫిర్యాది ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాది ఫోను లాక్కున్నట్లు, ఫోను తీసుకున్నటువంటి రవికాంత్ ఫిర్యాది నెంబర్ ను బ్లాక్ లిస్టులో పెట్టగా ఫిర్యాది ప్రతినెల %జువీ×% చెల్లిస్తున్నట్లు, ఈ మధ్యకాలంలో రవికాంత్ కనబడగా ఫోన్ ఇవ్వు నువ్వు %జువీ×% లు కట్టకపోయేటప్పటికి నేను ఇబ్బంది పడవలసి వస్తుంది అనగా రవికాంత్ నీకు చేతనైంది చేసుకో నేను ఫోను ఇవ్వను, డబ్బులు కట్టను అని దుర్భాషలాడి కొట్టినందుకు గాను సిరంగి.రవికాంత్ పై చట్టపరమైన తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) జెవి.సంతోష్ , క్రైమ్ అదనపు ఎస్పి లక్ష్మీపతి పాల్గొన్నారు.

# దేచవరం ఏపీ మోడల్ స్కూల్లో భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన




విద్యార్థులకు భూసార పరీక్షల అవగాహనా కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పీ యాకోబు.

**నకరికల్లు,అక్టోబర్ 6(లక్ష్యం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ 8,9 తరగతుల విద్యార్థినీ,విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి పీ యాకోబు భూసార పరీక్ష చేయడం వలన లాభాలు,ఎలా మట్టి నమూనా క్షేత్ర స్థాయిలో తీయాలో విద్యార్థులకు వివరించి తీయించారు. ప్రతీ స్కూలు పరిధిలో 50 శాంపిల్స్ తీయాలని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కే అమలకుమారి మాట్లాడుతూ..ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఎరువులు,పురుగుమం దుల వాడకం తగ్గి రైతులకు మంచి ఆదాయం,ఆరోగ్యం వస్తాయనీబీఈ విధంగా సాగు చేయడం వలన అధిక ఆదాయం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ ప్రిన్సిపాల్ కే వేలాంగిణీ మేరీ,సైన్స్ టీచర్ కే శ్యామల,ఎం రూతు,డీఆర్పీ ఏ ఓ ఎం అరుణ,నకరికల్లు వ్యవసాయ అధికారి కే దేవదాసు,ఎస్టీఎల్ ఏఈఓ పీ విజయదుర్గ,వీఏఏ దేచవరం పీ పవన్ కుమార్ పాల్గొన్నారు

# బోయపాలెం గ్రామంలో బాలుడు అదృశ్యం



**యద్లపాడు అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్**

మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో బాలుడు కనిపించకుండా పోయాడు. ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకుబాపట్ల జిల్లా కోరేశపాడు మండలం రాచపూడి గ్రామంనకు చెందిన గోసాల నాగ తేజ(12) బోయపాలెం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. దసరా పండుగ సందర్భంగా సెలవులకు ఇంటికి వెళ్ళి తిరిగి5వతేదీననాగ తేజ తల్లి స్కూలుకు తీసుకొని బయలుదేరి బోయపాలెం గ్రామం చేరుకుని కుమారునికి సబ్బులు, వాటర్ బాటిల్ కొనడానికి బోయపాలెంలో ఉన్న ఆర్ఎస్ సూపర్ మార్కెట్ కు వెళ్ళగా కొడుకు వాష్ రూమ్ కి వెళ్తాను అని చెప్పి బయటకు వెళ్లి మరల ఎంతసేపటికి సూపర్ మార్కెట్లోకి రానందున చుట్టుపక్కల విచారించిన ఆమెకు కొడుకు ఆచూకీ తెలియలేదని, నాగ తేజ తల్లి సూర్యకుమారి స్టేషన్ కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

# బిగోళ్ళమూడి గ్రామంలో

## ముఖ్యమంత్రి సహాయనిది ఏర్పాటు గాడిపర్తి శ్రీనివాసరావు

**గోళ్ళమూడి లక్ష్యం న్యూస్:** గోళ్ళమూడి గ్రామ వాస్తవ్యులు మాతంగి కోటయ్య అనారోగ్య సమస్యతో విజయవాడలోని ఒక ప్రవేటు ఆసుపత్రిలో చేరటం జరిగింది విషయం తెలుసుకున్న గోళ్ళమూడి గ్రామ టీడీపీ అద్ద్యక్షులు PACS చైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు వెంటనే స్పందించి బాద్యుతుడికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా1,75,000/- రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి ఆసుపత్రికి వెళ్లి బాద్యుతుడు కుటుంబానికి చెక్ ని అందించటం జరిగిందిముఖ్యమంత్రి చంద్రబాబు కిస్థానిక MLA శ్రీరాం తాతయ్య కిలిహృదయపూర్వక ఆభినందనలు తెలియచేశారు

# నిర్దేశించిన గడువులోగా వినతులు పరిష్కరించాలి

## వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్






**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 6**

వి ఎం ఆర్ డి ఎ ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులకు సంబంధిత అధికారులకు అందజేశారు. ప్రజా దర్బార్ కి మొత్తం 9 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్ గారు, కార్యదర్శి మురళీ కృష్ణ గారు, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారి సాత్విక్ ను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్




**చిలకలూరిపేట అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్**

తాడేపల్లి పట్టణంలోని సి ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు జె.వి రావు కుమారుని నూతన వస్త్ర బహుకరణ వేడుక జరుగుచుండగా, ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మరి రాజశేఖర్, సతీమణి మర్రి లలితమ్మ హాజరై చిరంజీవి సాత్విక్ ని ఆశీర్వదించరు.

# ఉత్తమ గ్రామ పంచాయతీగా నర్సింగపాడు

**నకరికల్లు,అక్టోబర్ 6(లక్ష్యం న్యూస్):** నకరికల్లు మండలం నర్సింగపాడు గ్రామ పంచాయతీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛంద అవార్డులలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. శుభ్రతా కార్యక్రమాలు, అభివృద్ధి చర్యల్లో ముందంజలో నిలవడంతో ఈ గౌరవం దక్కింది. పంచాయతీ కార్యదర్శి అప్పారావుకు అవార్డును జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా నరసరావుపేట భవనచందర్ టౌన్ హాల్లో అందజేశారు. గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బందిని అభినందించారు.



కలెక్టర్ కృతికా శుక్లా నుండి అవార్డు అందుకుంటున్న పంచాయతీ కార్యదర్శి అప్పారావు

## " ఈనెల 14 నుండి 19 వరకు షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణ - వ్యాపారస్తులు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలి - జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్






**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 6**
కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై ప్రజలకు విస్తృత అవగాహన కలుగజేయడం తో పాటు లబ్దిని నేరుగా ప్రజలకు అందించేందుకు షాపింగ్ ఫెస్టివల్ ను ఈ నెల 14 నుంచి 19వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. సోమవారం "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 2-వీలర్, 4-వీలర్, ఎలక్ట్రానిక్ గృహపకరణాలు, మొబైల్స్ మరియు ఫర్నిచర్ తదితర వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 19 వరకు జీఎస్టీ 2.0 పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందని, నగరంలోని వ్యాపారస్తులందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని. పాల్గొనే వారి సంఖ్యను బట్టి స్థలం నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ఏర్పాట్లు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జీఎస్టీ 2.0 వలన చేకూరే లబ్ధిని వివరిస్తూ స్టాల్స్ ముందు బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, ఫెస్టివల్ కి వచ్చే కస్టమర్లకు ప్రత్యేక డిస్కౌంట్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించే నాలుగు రోజులు సాయంత్రం కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఫుడ్ స్టాల్స్ ని కూడా పరిమితంగా ఏర్పాటు చేస్తామని మరియు ముగింపు రోజున క్రాకర్స్ షో ఉంటుందని తెలిపారు.
జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ నోడల్ అధికారి మయూర్ అశోక్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సూచనలు, సలహాలు ఆహ్వానిస్తున్నామని, వ్యాపారస్తులు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పనులు శాఖ అడిషనల్ కమిషనర్ ఎస్.శేఖర్, జిల్లా టూరిజం అధికారి మాధవి, రవాణా శాఖ అధికారులు హెూటల్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పవన్, నగరంలోని 2-వీలర్, 4-వీలర్, ఎలక్ట్రానిక్ గృహపకరణాలు, మొబైల్స్ మరియు ఫర్నిచర్ తదితర వ్యాపార సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ల స్థలాలు

# మంజూరు చేయాలి



తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**మాచర్ల : అక్టోబర్ 06 సోమవారం (లక్ష్యం న్యూస్)**
అర్హులైన ప్రతి పేదవానికి నివేశ స్థలం తోపాటు ఇంటి నిర్మాణాలను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఎంసిపిఐయు నాయకులు మిద్దెపోగు బాబురావు, మాచవరపు నాగేశ్వరరావు, కోమటి శివయ్య ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ బి కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ముందుగా సిపిఐ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులెంరు మారినా పేదల పేదల స్థితిగతులు మారటం లేదన్నారు. గృహ నిర్మాణాలకు యోగ్యంగా ఉండే భూములను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన నివేశి స్థలాలు ఉపయోగకరంగా లేవన్నారు. కేవలం నాయకుల జేబులు నింపుకోవడం కోసమే కాలనీలో ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలను ఇవ్వాలన్నారు. అదేవిధంగా టిడ్కో ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 450 అర్జీలను తహసిల్దార్ కు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరి కిరణ్, వడ్లమాను కోటేశ్వరమ్మ, మేరమ్మ, శాంతమ్మ, రామాంజి, కోటేశ్వరరావు, కృపమ్మ, చిన్న యేసు, చంద్రమ్మ, నాగయ్య, భాగ్యమ్మ, సుగుణ, చంద్రకళ, ప్రభావతి, గాలయ్య, సీత, నేలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై కరపత్రాలు పంపిణీ.



**చిలకలూరిపేట అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఒకటవ డివిజన్ పరిధిలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు.సచివాలయాల శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రి లు, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ స్థలంలో ఫ్లెక్సీలు ఏర్పాటు... ఇది ప్రభుత్వ స్థలం



**చిలకలూరిపేట అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని 38వ వార్డు ఆరిఫుల్ల నగర్ లో ప్రభుత్వ స్థలం మూడు చోట్ల నిరుపయోగంగా ఉంది. ఈ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకున్నట్టు తెలిసి మున్సిపల్ అధికారులు ఇది ప్రభుత్వ స్థలం అని స్థలాన్ని ఎవరైనా ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ స్థలం ప్రభుత్వ పరంగా వినియోగించనున్నట్లు తెలిసింది.

## కల్తీ మద్యం మరణాల్ని అసెంబ్లీ సాక్షిగా సహజమరణాలుగా చిత్రీకరించి, తనకు అంటిన పాపాన్ని జగన్ కడిగేసుకునే ప్రయత్నం చేయలేదా? : ప్రత్తిపాటి.

**-తన హాయాంలో జరిగిన రైతు, రైతుకూలీలు, నిరుద్యోగుల ఆత్మహత్యల్ని బహిర్గతం చేసిన ఎన్.సీ.ఆర్.బీ నివేదికపై జగన్ స్పందించాలి : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట అక్టోబర్6 లక్ష్యం న్యూస్**
తన స్వప్రయోజనాల కోసం జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నాడు. ప్రజాసమస్యల పరిష్కారంలో, వారికి అందించే సంక్షేమ పథకాల్లో కూటమిప్రభుత్వం ఎంత చురుగ్గా పనిచేస్తోందో, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే, ప్రజలకు చెడుచేసే ఎటువంటి ఘటనలు, అంశాలపై అయినా అంతే వేగంగా స్పందిస్తోంది. తర, తమ బేధాలు లేకుండా ప్రజలకు కీడు చేసేవారిని కఠినంగా శిక్షిస్తామని ఇప్పటికే ప్రజా ప్రభుత్వం పలుమార్లు నిరూపించుకుంది. తాజాగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీమద్యం ఘటనపై కూడా ప్రభుత్వం చాలా వేగంగా చర్యలకు ఉపక్రమించింది. జగన్ అవకాశవాద రాజకీయాలకు తావులేకుండా వెంటనే చర్యలు చేపట్టింది. కల్తీ మద్యం తయారీ కేసులో 14 మంది పాత్ర ప్రమేయాన్ని గుర్తించిన పోలీస్ శాఖ, 10మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీనేతలైన జయచంద్రారెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయంపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. నిజానిజాలు బహిర్గతం కాకముందే వారి పేర్లు కల్తీమద్యం వ్యవహారంలో బయటకు వచ్చినవెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇంత జరిగినా జగన్మోహన్ రెడ్డి తన అవకాశవాద, విద్వేష రాజకీయాలు వదలడం లేదు.

**ములకలచెరువు కల్తీమద్యంపై మాట్లాడేముందు.. జగన్ జంగారెడ్డి గూడెం కల్తీమద్యం మరణాలపై పెదవి విప్పాలి**
2022లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో సంభవించిన కల్తీమద్యం మరణాలకు ఎవరు కారకులో, నాడు జరిగిన ఘటనపై ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఏం చర్యలు తీసుకున్నాడో, తన చేతికి మట్టి అంటకుండా నిజాలను ఎలా కప్పెట్టాడో ఆయనే ఇప్పుడు ఒకసారి ప్రజలకు చెబితే బాగుంటుంది. అదే విధంగా ఇటీవల విడుదలైన ఎన్.సీ.ఆర్.బీ నివేదిక, ప్రమాదమరణాలు-ఆత్మహత్యల సమాచార నివేదిక-2023 లోని ఆధారాలతో కూడిన వాస్తవాలపై కూడా జగన్ స్పందించాలి. తనపాలనలో బతుకుభారమై, పూటగడవడమే కష్టమై తనువు చాలించిన రైతులు, రైతుకూలీలు, నిరుద్యోగుల జీవితాలను తనను ఏవిధంగా బలితీసుకున్నది జగన్ చెప్పాలి. తన పాలన రైతులకు స్వర్ణయుగమని చెప్పుకునే జగన్ .. తనహాయాంలో వారానికి నలుగురు రైతులు, రోజుకు ఇద్దరు కౌలురైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలి.

**జగన్ ధనదాహం వల్లే జంగారెడ్డి గూడెం ఘటనలో 27మంది బలయ్యారు..**
ముఖ్యమంత్రిస్థానంలో ఉండి ప్రజల ప్రాణాలు పోతాయనే కనీస ఆలోచన లేకుండా కేవలం ధనదాహంతో కల్తీ, హానికరమైన విషపూరిత మద్యాన్ని ప్రోత్సహించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి. ములకలచెరువు కల్తీమద్యం ఘటనపై చంద్రబాబు సత్వరమే స్పందించి, సొంతపార్టీ వారిని కూడా ఉపేక్షించకుండా చర్యలు తీసుకున్నారు. అదే స్థాయిలో జగన్ ఆనాడు ముఖ్యమంత్రి హెూదాలో స్పందించారా? 2022 మార్చి 9 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన అంశాన్ని జగన్ అసెంబ్లీసాక్షిగా నీరుగార్చాడు. కల్తీ మద్యం కాటుకు 27 మంది అమాయకులు బలైతే. వారి మరణాలన్నీ సహజమరణాలుగా చిత్రీకరించి తన చేతులకు అంటిన పాపాన్ని జగన్ కడిగేసుకునే ప్రయత్నం చేశాడు. ముఖ్యమంత్రిననే విషయం మర్చి.. స్వప్రయోజనాలు, దురాశతో హానికారక విషపూరిత మద్యం అమ్మి 3,500 కోట్ల కుంభకోణానికి కారకుడయ్యాడు. వారి ప్రాణాలు తీయడానికే ప్రజలు తనకు అధికారమిచ్చారన్నట్టు విచ్చలవిడి దురాగతాలకు పాల్పడ్డాడు. జంగారెడ్డిగూడెం ఘటనలో కల్తీ మద్యం తాగిన కొద్ది గంటల వ్యవధిలోనే తీవ్రమైన కడుపునొప్పి.. చూపు కోల్పోవడం.. వాంతులు, తల తిరగడం, ముఖం నల్లగా మారడం వంటి లక్షణాలతో పోయిన ప్రాణాలన్నీ సహజ మరణాలు ఎలా అయ్యాయో జగన్ ఇప్పటికైనా నోరువిప్పాలి. చనిపోయిన వారి కుటుంబాలు రోడ్డునపడినా, బాధితులంతా తమవారు కల్తీమద్యం వల్లే చనిపోయారని గగ్గోలు పెట్టినా ఆనాడు జగన్ మాటమాత్రంగా కూడా వారి వేదనపై స్పందించలేదు. అలాంటి వ్యక్తి నేడు ప్రతి అంశాన్ని రాజకీయం చేసి, ప్రతి ఘటనకు ప్రభుత్వాన్ని బాధ్యురాలిని చేస్తూ తన పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేయడం ఆయన కుహనా రాజకీయాలు, కుత్సిత రాజకీయాల్లో భాగమనే చెప్పాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనద్వారా జగన్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## ట్రాక్టర్లు, వ్యవసాయము మరియు అనుబంధ రంగాల పనిముట్లపై జీఎస్టీ తగ్గింపును రైతులందరూ వినియోగించుకోవాలి....

- జీఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కోసమే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం .....
- జీఎస్టీ 2.0 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8000 కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుంది....
.....జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్


సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ నిశాంత్ కుమార్

**లక్ష్యం బ్యూరో అన్నమయ్య జిల్లా**
ట్రాక్టర్లు, వ్యవసాయ మరియు అనుబంధ రంగాల పనిముట్లపై జీఎస్టి తగ్గింపును రైతులందరూ వినియోగించుకోవాలని, అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ 2.0 ద్వారా చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకే సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8 వేల కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటిలోని మార్కెట్ యార్డులో... వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం రంగాలకు సంబంధించిన ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, బయో పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్లు, తదితర వస్తువులపై జీఎస్టి 2.0 అమలు అనంతరం రైతులకు చేకూరే లబ్ధిపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ..... జీఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2017లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరువాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్టీ 2.0 అని, దీని ద్వారా 99% వస్తువులకు ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో 18 లేదా 12 శాతం జీఎస్టీ ఉన్న వస్తువులకు 5 శాతం లేదా 0 శాతం జీఎస్టీ అమలవుతుందన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్ల ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంవత్సరానికి 8000 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గుతుందని అయితే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతున్న ఈ ఆదాయం ప్రజల చేతుల్లో మిగిలి వారందరికీ లబ్ధి చేకూరనుందని అన్నారు. ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఒక్కో వారం ఒక్కో ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ వారం వ్యవసాయ పరికరాలు ఉద్యాన పంటలకు ఉపయోగించుకునే పరికరాలు, ట్రాక్టర్లు, వంటి వస్తువులపై రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మూడో వారంలో మానవ వనరులకు జీఎస్టీ 2.0 ఏ విధంగా ఉపయోగపడుతుంది నాలుగో వారంలో పర్యాటకం వంటి వాటిపై ఖర్చు పెట్టే వారికి ఏ విధంగా లభించే కోరుతుందో తెలియజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ ుతున్నాయన్నారు. వ్యాపారస్తులు నూతన రేట్లకే వస్తువులు మరియు సేవలు అమ్మాలని పాత రేట్లతో అమ్మితే వినియోగదారులు 1915 కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. జీఎస్టీ 2.0 ప్రజలందరూ తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మరియు ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. జీఎస్టీ తగ్గింపు పై క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే పాత రేట్లు కొత్త రేట్లు తెలుసుకోవచ్చని ఈ అంశంపై ఒక వెబ్సైట్ కూడా ఉందని దాని ద్వారా కూడా జీఎస్టి వల్ల చేకూరి లబ్ధి గురించి తెలుసుకోవచ్చన్నారు.
ఈ సందర్భంగా టిడిపి నాయకులు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నడపబడుతున్న రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించిందని తగ్గిన జీఎస్టి రేట్లను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈరోజు వ్యవసాయంపై ఆధారపడిన రైతులందరికీ జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభంపై అవగాహన కల్పించేందుకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించబడుతోందని రైతులందరూ జీఎస్టి తగ్గింపును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు వ్యవసాయ రంగానికి, రైతాంగానికి వరం

**రాయచోటి అక్టోబర్ 6 లక్ష్యం ప్రతినిధి**
జీఎస్టీ తగ్గింపుతో యావత్ రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం మేలు చేసిందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గతంలో వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, పశు సంవర్ధక శాఖ పరికరాలు, ఉద్యానవన శాఖ సంబంధించిన పరికరాలు జీఎస్టీ 18% వరకు ఉండేది అన్నారు. అయితే ఇటీవల జీఎస్టీ టూ తో ఐదు నుండి జీరో శాతానికి జీఎస్టీ ని తగ్గించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ట్రాక్టర్ల ధరలు తగ్గిపోయాయి అన్నారు. అలాగే ఇతర ప్రాథమిక వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన పనిముట్లు, పరికరాల ధరలు కూడా 7, 8 శాతం తగ్గిపోయాయి అన్నారు. సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి, రాయచోటి మార్కెట్ యార్డులో రైతాంగానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు .మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీలో కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్టి తగ్గింపు పై ప్రతి రైతు అవగాహన చేసుకోవాలన్నారు. పాత ,కొత్త జీఎస్టీ రేట్లు స్కాన్ ద్వారా గాని, వెబ్సైట్ ద్వారా గాని తెలుసుకోవాలన్నారు. ఎవరైనా వ్యాపారులు పాత రేట్లకు అమ్మితే 1915 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. జీఎస్టీ టు తో రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది వేల కోట్ల రూపాయల ఆదాయం కోల్పోయినప్పటికీ ఆ మొత్తం, ప్రజలకు మిగులుగా, లాభదాయకంగా ఉంటుందన్నారు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఆయన వ్యవసాయ అనుబంధ రంగాల పనిముట్లపై వాటి రేట్లపై తగ్గించిన ధరల పై అవగాహన కల్పించారు అనంతరం రైతాంగంతో కలిసి జీఎస్టీ టు బ్రోచర్ను కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆవిష్కరించారు.



## ఆరోగ్య ప్రచార రథం ర్యాలీల ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన.




**లక్ష్యం న్యూస్ నాయుడుపేట అక్టోబర్06**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సహకారంతో సోమవారం నవజీవన్ ఆర్గనైజేషన్ సి.సి పి.యు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్ కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును ఆరోగ్య ప్రచార రథం ద్వారా నిర్వహించారు.నాయుడుపేట మండలం లోని ఎల్ ఏ న ా గ ం ం , శ్రీనివాసపురం,విన్నమాల గ్రామంలో మరియు నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఇతర రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఆరోగ్య ప్రచార రథం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ప్రాజెక్టు మేనేజర్ కె బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూలు టి.శ్రావణి, యమ్. సాయి లక్ష్మి, పి.ఇ లు మరియు 500 మంది ప్రజలు పాల్గొన్నారు. తదుపరి విన్నమాల గ్రామంలో ప్రచార రథం ద్వారా అవగాహన తరువాత 15 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ జి.శ్రీలత ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది..

# పల్నాడు జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం

## - ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు










**నరసరావుపేట అక్టోబరు 06 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల–2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాల్లో అద్భుత కృషి చేసిన వ్యక్తులు, సంస్థలను సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్వచ్ఛతా ఎన్జీఓగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎంపికైనందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంయుక్తంగా మాట్లాడుతూ పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని ప్రోత్సహిస్తూ హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 9 నెలల్లో జిల్లాలోని 527 గ్రామ పంచాయతీలు, 6 పట్టణ స్థానిక సంస్థలు (%ఖుాదీం%), 2 నగర పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమాలు అమలు చేశామన్నారు.

డోర్–టు–డోర్ వేస్ట్ కలెక్షన్: %ఖుాదీం%లో 93% ఇంటింటి చెత్త సేకరణ, 42% వేస్ట్ సెగ్రిగేషన్ జరుగుతోంది. రాబోయే రోజుల్లో 100% ఇంటింటి సేకరణ, సెగ్రిగేషన్ లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గ్రామ పంచాయతీల్లో: 50% డోర్–టు–డోర్ వేస్ట్ కలెక్షన్, 20% సోర్స్ వద్ద సెగ్రిగేషన్ జరుగుతోంది. 50% గ్రామాలు %ాణఖీ%ం గుర్తింపు పొందాయని అన్నారు. స్వచ్ఛ నగరాలు, మండలాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, రైతు బజార్లు, బస్ స్టేషన్లు, పరిశ్రమలు వంటి 17 కేటగిరీల్లో అవార్డులు ప్రదానం చేసినట్లు చెప్పారు. ఈ అవార్డులు ఘన, ద్రవ వ్యర్థ నిర్వహణ, బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, %=== (=వఽబఏవ, =వబంవ, =వఏఎఏశ్రీవ%) వంటి సుస్థిర పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తూ ఎంపిక చేసినట్లు వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్వచ్ఛతా ఎన్జీఓగా ఎంపికైన దళిత బహుజన రిసోర్స్ సెంటర్‌కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలకు అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు కేవలం పోటీ కాదని, పరిశుభ్రత, పారిశుద్ధ్యం పట్ల నిబద్ధతను ప్రతిబింబించే ప్రజా ఉద్యమమని అన్నారు. స్వచ్ఛ పల్నాడును సాకారం చేయాలని, ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల ద్వారా పరిశుభ్రతను ప్రోత్సహిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ప్రవేశపెట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఈ అవార్డులు ఘన, ద్రవ వ్యర్థ నిర్వహణ, బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, %===% వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రదానం చేయడం జరిగిందని వివరించారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో %ాజు-ాా, వీజూహీూ%, విద్యా సంస్థలు, ఆంగన్‌వాడీలు, ఆసుపత్రులు, పర్యాటక ప్రదేశాలను భాగస్వాములను చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమం ద్వారా పల్నాడు జిల్లాను పరిశుభ్రతలో అగ్రగామిగా నిలపాలని అందరూ సంకల్పించారు.

# మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి 'స్వచ్ఛ ఆంధ్ర' పురస్కారం

## పారిశుద్ధ్య నిర్వహణకు డా. కె.పి చారి కి జిల్లా స్థాయి అవార్డు ప్రదానం..

### జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం




**మాచర్ల, అక్టోబర్ 6: లక్ష్యం** పల్నాడు జిల్లాలోని లిలిమాచర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు ప్రతిష్టాత్మకమైన 'స్వచ్ఛ ఆంధ్ర' జిల్లా స్థాయి అవార్డు లభించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమ పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించినందు కు గాను మాచర్ల ఆసుపత్రి ఈ పురస్కారాన్ని దక్కించుకుంది. మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.పి చారి పారిశుద్ధ్యంపై తీసుకున్న ప్రత్యేక చర్యల ఫలితంగా ఈ అవార్డు వరించింది. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో నిర్వహించిన 'స్వచ్ఛ ఆంధ్ర' జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవం లో డాక్టర్ కె.పి చారి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద్ బాబు , జిల్లా వైద్యశాల విస్తరణ అధికారి ప్రసన్న ల చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, మాచర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పాటించిన పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై నిర్వహించిన జిల్లా స్థాయి సర్వేలో ఈ ఆసుపత్రి అన్ని విధాలుగా ముందంజలో ఉందని గుర్తించి అవార్డు అందించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది కృషిని ఆమె అభినందించారు.

# వడ్డే ఓబన్న పోరాటం స్ఫూర్తిదాయకం



**గుంటూరు అక్టోబర్ 6 లక్ష్యం ప్రతినిధి :.** భారత అవని స్వాతంత్రం కోసం సమరసింహ పోరాటం చేసిన మహాయోధుడు వడ్డే ఓబన్న అని ఎమ్మెల్యే నసీర్ ,వడ్డెర సంఘం జిల్లా నేతలు చల్ల ఆంజనేయ ప్రసాద్ ,వేముల శ్రీను అన్నారు. సోమవారం పొన్నూరు రోడ్ లోని ఎమ్మెల్యే నసీర్ కార్యాలయంలో ఓబన్న 179వ వర్ధంతి కార్యక్రమం జరిగింది .కార్యక్రమంలో వడ్డెర సంఘం నేతలు బి సోమయ్య, చిన్న బుజ్జి ,కిరణ్ ,బీసీ నేత సంకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే నసీర్ తో పాటు వడ్డెర సంఘ నేతలు, బీసీ సంఘాల నాయకులు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న అలుపెరుగని పోరాటం సాగించారని కొనియాడారు. ఆయనను, నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పాటుపడ్డారని గుర్తు చేశారు. ఓపన్న బాటలో అందరం పయనిద్దామని ఎమ్మెల్యే నసీర్, ఆంజనేయ ప్రసాద్ ,వేముల శీను పిలుపునిచ్చారు.

# వ్యూహం లేని ప్రచారం..



**విజయవాడ, అక్టోబరు 6,లక్ష్యం ప్రతినిధి :** వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రస్తుతం తగిన వ్యూహం లేకుండా ముందుకెళ్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఆత్రుతతో, సరైన ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్న కొందరు సోషల్ మీడియా కార్యకర్తల చర్యలు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ఒక శక్తివంతమైన ఆయుధంగా మారిన నేపథ్యంలో వైసీపీ దానిని సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వైసీపీ ఆవిర్భావం నుంచే సోషల్ మీడియాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. 2014 నుండి 2019 వరకు పార్టీ సోషల్ మీడియా సైనికులు ఆన్‌లైన్ వేదికలపై తీవ్రమైన ప్రచారం చేశారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పులను వెలికి తీసి, ప్రజల్లో పార్టీకి విశ్వాసం పెంచే దిశగా కృషి చేశారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో వైసీపీ భారీ విజయాన్ని సాధించిందని చెప్పవచ్చు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియా విభాగం నియంత్రణ తప్పినట్లుగా కనిపించింది. పార్టీ ఆధీనంలో ఉన్న పేజీల్లో అసభ్య పదజాలం, అనవసర విమర్శలు, నిర్ధారణలేని సమాచారం ఎక్కువగా రావడం ప్రారంభమైంది. దీని వల్ల పార్టీ ఇమేజ్ దెబ్బతిన్నదనే అభిప్రాయం ఎక్కువగా వినిపించింది. 2024 ఎన్నికల్లో వైసీపీ ఎదుర్కొన్న తీవ్ర పరాజయానికి కూడా సోషల్ మీడియా దుర్వినియోగం ఒక కారణమని అనేక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల తరువాత కూడా కొందరు పాత అలవాట్లను వదలకపోవడం వల్ల పోలీసులు కేసులు నమోదు చేయడం, అరెస్టులు జరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ అధినాయకత్వం సోషల్ మీడియా కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, "హద్దులు దాటొద్దు" అని హెచ్చరించినప్పటికీ, కొందరు మాత్రం అభిమానంతో, ఆవేశంతో చేస్తున్న పోస్టులు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయిఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దీనికి ఉదాహరణలుగా నిలిచాయి. రాజధాని అమరావతి ప్రాంతంలో వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులపై వైసీపీ సోషల్ మీడియా వర్గాలు ప్రచారం చేయగా, ఇతర రాష్ట్రాల ఫొటోలను వాడడం వల్ల విమర్శలు ఎదురయ్యాయి. అలాగే ఆసియా కప్ సందర్భంగా క్రికెటర్ తిలక్ వర్మ (తో జగన్ ఉన్నట్లు ఒక ఫొటోను వైరల్ చేయడం తీవ్ర విమర్శల పాలైంది. అసలు ఆ ఫొటో నిజం కాదని బయటపడటంతో ప్రభుత్వం అనుకూల మీడియా వైసీపీపై ఫేక్ ప్రచారం చేస్తున్నదని దాడి చేసింది. ఈ సంఘటనల వల్ల పార్టీ సోషల్ మీడియా విభాగం సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం సరైన మార్గనిర్దేశం ఇవ్వకపోవడంతో జగన్‌కి తెలియకుండానే ఆయన ప్రతిష్ఠ దెబ్బతింటోందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ సోషల్ మీడియా నిర్వహణపై కఠిన నియంత్రణలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశముందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

# నాయుడుపేట జీడీ నెల్లూరు నియోజకవర్గం, వెదరుకుప్పం మండలం, దేవళం పేటలో అంబేడ్కర్ విగ్రహాంను కాల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. మేర్లపాక శ్రీనివాసులు న్యాయవాది

## అంబేద్కర్ విగ్రహం దహనం ఘటనను ఖండించిన .. మేర్లపాక



లక్ష్యం న్యూస్ అక్టోబర్0 6 తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తుమ్మూరులో తన నివాసం వద్ద అంబేద్కర్ విగ్రహం కాల్చిన ఘటనపై స్పందిస్తూ .చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేటలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డా అంబేద్కర్ విగ్రహం దహనం ఘటన అమానుషం అని, దళితులు బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా ఈ దారుణాన్నికి ఒడిగట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలనీ ఇలాంటి దుర్ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తుమ్మూరు దళిత యువ నాయకుడు మరియు న్యాయవాది మేర్లపాక శ్రీనివాసులు పత్రికా ముఖంగా తెలియజేశారు

# ప్రకృతి వ్యవసాయంతో రసాయనాల వాడకాన్ని తగ్గించి పంటల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## -ప్రాజెక్ట్ మేనేజర్ కే అమల కుమారి.



కూరగాయల పంటలను పరిశీలిస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్ కే అమల కుమారి..

నకరికల్లు,అక్టోబర్ 6(లక్ష్యం న్యూస్): నకరికల్లు మండలం తురకపాలెం గ్రామంలో రైతు కోళ్ల శ్రీనివాసరావు 4 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వివిధ కూరగాయల పంటలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా అమల కుమారి మాట్లాడుతూ...ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళి, రసాయనాల వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.రైతులు తమ పొలాల్లో 30 రకాల పి.ఎం.డీఎస్ విత్తనాలను చల్లడం ద్వారా భూమిలోని కార్బన్ శాతం పెరగడంతో పాటు, నేలలోని పోషకాలు సమృద్ధిగా అందుతాయి, అలాగే నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని వివరించారు.ప్రధాన పంటతో పాటు కనీసం 5 రకాల అంతర పంటలు వేసుకోవడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందడంతో పాటు పురుగులు, తెగుళ్ల ఉధృతి తగ్గించుకోవచ్చని తెలిపారు.ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు పీజీఎస్ (పార్టిసిపేటరీ గ్యారంటీ సిస్టం) సర్టిఫికెట్లు ఇవ్వబడుతున్నాయని, రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయ మార్గంలో నడిచి తమ ఆరోగ్యాన్ని, తమ భూముల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ అప్పలరాజు, మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు మరియు గ్రామస్థ రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర అవార్డు అందుకున్న రైతు బజార్



**చిలకలూరిపేట అక్టోబర్ 6 లక్ష్యం న్యూస్** ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగానిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి అందించే జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుకు చిలకలూరిపేట రైతు బజార్ ఎంపిక కాగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు చేతుల మీదుగా రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ షేక్ కాజా ఈ ప్రతిష్టాత్మక అవార్డును నరసరావుపేటలో స్వీకరించారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రైతు బజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ వినియోగదారులకు నాణ్యమైన తాజా సరుకులను అందించాలని రైతు బజార్లను ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేలా ప్రజలతో మమేక అవ్వాలని అన్నారు. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రైతు బజార్ ల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడియం కెవిఎన్ ఉపేంద్ర కుమార్, జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతు బజార్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి



వడ్డే ఓబన్నకు నివాళులర్పిస్తున్న డాక్టర్ భార్గవరెడ్డి

సత్తెనపల్లి,అక్టోబర్ 6(లక్ష్యం న్యూస్): స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న 139వ వర్ధంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినసత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి..ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాసరావు, వడ్డెర సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కందుల నాగేశ్వరరావు, పట్టణ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు వరప్రసాదరావు,వడ్డెర సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు వేముల శ్రీదేవి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, పట్టణ,మండల, గ్రామ, వార్డు,పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వడ్డె రాజులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO